ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం 4 ఆగస్టు 2017



16

రామాలయంలో పవిత్రాదివాసం

నేడు రామయ్యకు స్నపనం, పవిత్రారోపణం

16



పవిత్రాదివాసం నిర్వహిస్తున్న దృశ్యం



అక్రమార్కుల్లో దడ

- బ్యాంకుల్లో అధికారుల తనిఖీలు
- రికార్డుల పరిశీలన.. రుణాల మంజూరుపై ఆరా
- 'నకిలీ'ల గుండెల్లో రైళ్లు .. ప్రశ్నలతో బ్యాంకర్ల ఉక్కిరిబిక్కిరి

పాస్‌పుస్తకాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. 1-బీలను అణువణువూ పరిశీలిస్తున్నారు. రికార్డులను సాంతం తనిఖీ చేస్తున్నారు. రుణం ఎంతిచ్చారు?, ఎవరికిచ్చారు? ఇచ్చింది రైతుకేనా? సర్వే నంబర్లు సరైనవేనా? మీరు పరిశీలించారా? క్షేత్రస్థాయిలో పర్యటించారా? రికవరీ చేస్తున్నారా? ఊపిరి సలపని ప్రశ్నలు.. ఉక్కిరిబిక్కిరి చేసే ప్రశ్నలు.. ఇదీ రెండు రోజులుగా బ్యాంకుల్లో ప్రత్యేకాధికారులు చేస్తున్న తనిఖీల తీరు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో 'రుణమాయ' వెలుగులోకి రావడంతో కలెక్టర్ అప్రమత్తమయ్యారు. ప్రత్యేకాధికారులను నియమించడంతో వారు బ్యాంకులను జల్లెడపడుతున్నారు. ఫలితంగా అక్రమార్కుల్లో దడ మొదలైంది.

-ఇల్లెందు

11



ఇల్లెందు ఎస్‌బీఐ సుదిమళ్ల శాఖలో రికార్డులు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

దొరికినంత దోచుకున్నారు!

- 784కు చేరిన 'నకిలీ' పాస్‌పుస్తకాలు
- మూడు కేసులు నమోదు..
- హైదరాబాద్, కృష్ణాజిల్లా నూజివీడులో పుస్తకాలకు రూపకల్పన
- ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో ప్రింటింగ్

6



భద్రాద్రి మకుటంలో

మరో అరుదైన రికార్డు

- రాష్ట్రంలో మరోసారి ఏరియా వైద్యశాల ఫస్ట్
- జూలై నెలలో 455 ప్రసవాలు

16

డిటెన్షనే ఉత్తమం

- మెరుగైన ఫలితాలకు అదే మార్గం
- విద్యార్థులు ప్రతిభావంతులవుతారు
- 'లిప్స్, 3ఆర్'పై చిత్తశుద్ధి అవసరం
- ఉపాధ్యాయుల మనోగతం

'డిటెన్షన్' విద్యావ్యవస్థలో చర్చకు దారితీస్తోంది. గతంలో ఏడోతరగతిలో ఈ విధానం ఉండగా.. ప్రభుత్వం దానిని తొలగించింది. కేవలం పదోతర గతికే పరిమితం చేసింది. ఈనేపథ్యంలో మెరుగైన ఫలితాలు రావాలంటే డిటెన్షనే మార్గమని



ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీనివల్ల విద్యార్థులు ప్రతిభా వంతులవుతారని అభిప్రాయపడుతున్నారు.

-కొత్తగూడెం అర్బన్

11



'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలు

ఆ 'స్టంట్' కుదరదిక..

- ఆరోగ్యశ్రీలో స్టెంట్ల వినియోగానికి మార్గదర్శకాలు
- ట్రస్టు పోర్టల్‌లో స్టెంట్ల ధరలు
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన సీఈవో

7

ఆంధ్రజ్యోతి కథనాలకు స్పందన





మంగళప్రదం..
నిత్యకల్యాణం

మంగళాన్ని చేకూర్చేది కల్యాణం. పంచరాత్ర ఆగమంలో ఎవరు దేవదేవుడైన భగవానుడికి అమ్మవారిని కన్యాదానంగా సమర్పిస్తారో వారికి సకల సౌభాగ్యాలు, సుఖ శాంతులు చేకూరుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాణాలను అనుసరించి దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రంలో నాలుగు దశాబ్దాలకు పైగా నిత్య కల్యాణాన్ని స్థానిక దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్నారు. తెలుగునాట నిత్య కల్యాణం పచ్చతోరణం అనే నానుడి ఈ విధంగానే ఏర్పడింది.

- భద్రాచలం



1975లో నిత్యకల్యాణాలు ప్రారంభం

తొలినాళ్లలో రుసుం రూ.601

భద్రాద్రి రామయ్యను కీర్తించిన అపర భక్తాగ్రేసరుడుగా ప్రసిద్ధిగాంచిన భక్తరామదాసు తరువాత తూము నర్సింహదాసు రామయ్య సేవలో తరించారు. ఈ క్రమంలో ఆయన రామయ్యకు ప్రతి నిత్యం దశవిధ ఉత్సవాలను రూపొందించి ఆచరించారు. ఈ దశవిధ ఉత్సవాల్లో కల్యాణోత్సవం ఒకటి. ఈ నిత్య కల్యాణోత్సవాన్ని ప్రతి రోజు భద్రాద్రి రామాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతోంది.

1975లో శ్రీకారం..

భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిత్య కల్యాణాలు రామాలయంలో నిర్వహించడం 1975లో ప్రారంభమైంది. అప్పటి దేవస్థానం ఈవో టి. సూరయ్య భద్రాద్రి రామాలయానికి మరింత విస్తృత ప్రచారం కల్పించేందుకు నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అవి ఆమోదంకు నోచుకోవడంతో 1975లో తొలి సారిగా నిత్య కల్యాణాలు నిర్వహించడం ప్రారంభించారు. తొలి నాళ్లలో నిత్య కల్యాణం నిర్వహించినందుకు గాను భక్తుల నుంచి రూ.601 వసూలు చేసేవారు. అనంతరం రూ.750 వసూలు చేయగా ప్రస్తుతం నిత్య కల్యాణంలో భక్తుల నుంచి (దంపతులు) రూ.1000 దేవస్థానం వసూలు చేస్తోంది.

క్రతువు సాగేది ఇలా..

ప్రతి రోజు భద్రాద్రి రామాలయంలో ఉదయం నిత్య కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామిని మేళతాళాలతో నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొస్తారు. ఈ సమయంలో స్వామి వారిని అందంగా అలంకరించి ముందుగా సహస్రనామార్చన నిర్వహిస్తారు. అనంతరం భద్రాద్రి ప్రాశస్త్యంను వైదిక సిబ్బంది వివరిస్తారు. ఈ సమయంలో స్వామి వారికి నిత్య కల్యాణం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ఆరాధన నిర్వహించడం జరుగుతుంది. తరువాత స్వామి వారికి నిత్య కల్యాణంను నిర్వహించడం ప్రారంభిస్తారు. నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్య ధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహిస్తారు.



ఈ సమయాల్లో స్వామి వారి నిత్యకల్యాణం నిలిపివేస్తారు..!

భద్రాద్రి దేవస్థానంలో కొన్ని ప్రత్యేక సమయాల్లో స్వామి వారి నిత్య కల్యాణాన్ని దేవస్థానం అధికారులు నిలిపివేస్తారు. ఇందులో ప్రధానంగా భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు, అధ్యయనోత్సవాల సమయంలో, అలాగే సహస్రదారాభిషేకం, జేష్టాభి షేకం లాంటి ప్రత్యేక ఉత్సవాల సమయంలో నిత్య కల్యాణంను రామాలయంలో నిలిపివేస్తారు.

ఇంటర్‌తోనే చదువును ఆపి
ఉద్యోగంలో చేరా

నాగసాయిప్రసాద్ , అటవీరేంజ్ అధికారి,జూలూరుపాడు



ఆత్మీయం

- జూలూరుపాడు

' చిన్నప్పటి నుంచి పెద్ద కాంట్రాక్టర్‌గా ఎదగాలని ఎంతో ఆశ ఉండేది. కానీ నాన్నగారు అటవీరేంజ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. అప్పుడు నేను ఇంటర్మీడియట్ చదువుతున్నాను. నాన్న ఉద్యోగం నాకు రావంతో ఇంటర్‌తోనే చదువుకు స్వస్తి పలికా. కుటుంబ బాధ్యతలను మోయాల్సి వచ్చింది..' అని వివరించారు జూలూరుపాడు అటవీరేంజ్ బి.నాగసాయిప్రసాద్. ఆంధ్రజ్యోతి ఆత్మీయ పలుకరింపుతో కాసేపు ముచ్చటించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.

కుటుంబ నేపథ్యం

మా తల్లిదండ్రులు కృష్ణవేణి, రామారావు, ఏడుగురు సంతానం. నలుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలం. మా సొంత గ్రామం రాజమండ్రి. కాగా నాన్నగారు రామారావు భద్రాచలం అటవీరేంజ్ అధికారిగా పని చేస్తుండడంతో మా కుటుంబ భద్రాచలానికి రావాల్సి వచ్చింది. మా తల్లి దండ్రులు చదివించి ప్రయోజకులుగా చేయడానికి ఎంతో శ్రమించారు. నాకు 1989లో వివాహం జరిగింది. భార్య సుజాత, నాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు వంశీకృష్ణ బీటెక్ పూర్తి చేశాడు. కుమారి మౌనిక ఎంఎస్సీ చదువుతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ..

నాన్న ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికి మమ్మల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. ఆరో తరగతి వరకు భద్రాచలంప్రభుత్వ పాఠశాలలో చదివాను. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్‌ను కూడ రాజమండ్రీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పూర్తి చేశాను.

ఉద్యోగ నేపథ్యం..

నాన్నగారు భద్రాచలం అటవీ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో 1985వ సంవత్సరంలో మృతి చెందారు. దీంతో 1985లో నాకు అటవీ శాఖలో ఉద్యోగాన్ని కల్పించడంతో తొలిసారి పాల్వంచ ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరాను. ఆ తరువాత 2004లో డీఆర్‌వోగా పదోన్నతి లభించింది. ఆ తరువాత 2009లో ఎఫ్ఆర్‌వోగా ఉద్యోగోన్నతి లభించడంతో గుండాల ఎఫ్ఆర్‌వోగా పని చేసి ప్రస్తుతం జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారిగా పని చేస్తున్నాను.

కారుణ్య నియామకాల పరిధి వివరించే జీవో 687

తల్లాడ: మరణించిన ప్రభుత్వోద్యోగి ఆధారితులకు జీవో నెంబర్ 687 జీఏడీ ద్వారా కారుణ్య నియామక సౌకర్యం కల్పించారు. కాల క్రమంలో దీనిపై పలు సవరణలు చేశారు.

నియామక పరిధి: మరణించిన ఉద్యోగి పనిచేసిన యూనిట్‌లో వారసుల నిమాయకం ఉంటుంది. ఆ యూనిట్‌లో ఖాళీ లేనప్పుడు ఆ కేసులను నోడల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు పంపిస్తే వారు ఇతర ఏ డిపార్ట్‌మెంట్‌కైనా కేటాయిస్తారు. ఏ డిపార్టెమెంటులోనూ ఖాళీలు లేకపోతే కలెక్టర్ ఒక క్యాలెండర్ సంవత్సరంలో ఐదు వరకు సూపర్ న్యూమారరీ పోస్టులను సృష్టించవచ్చు. అంతకు మించి పోస్టులు అవసరమైనప్పుడు సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపుతారు. ఈ కారుణ్య నియామకాలు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో ఆరు ఫార్ములాకు లోబడి ఇస్తారు. అలాగే రిజర్వేషన్ నిబంధన



పాటించాల్సి ఉంటుంది. మరణించిన ఉద్యోగి భార్య కారుణ్య నియామకానికి దరఖాస్తు చేస్తే ఆమె సొంత జిల్లాలో గాని భర్త ఉద్యోగం చేసిన చోట గాని ఏ ఇతర జిల్లాల్లో అయినా నియామకాన్ని కోరుకోవచ్చు.

అక్షర సుమాలు

విమర్శలు, సలహాలే ఉన్నతికి బాటలు

కొత్తగూడెం అర్బన్: అంతా నన్నే చూడాలని, అంతానన్నే పట్టించుకోవాలని, నాగురించే గొప్పగా చెప్పుకోవాలని ఆనుకోవడం సహజం. అలా చేయాలంటే మనమంతా అందుకు తగ్గట్టుగా గొప్పపని ఏదైన చేసి ఉండాలి కదా.. ఎవరు నన్ను పట్టించుకోవడం లేదని, అంతా అశ్రద్ధ చేస్తున్నారని బాధపడటం వల్ల సుఖం లేదు. మనస్సు చెడిపోవడం తప్ప అందరు పట్టించుకునే మంచి పని ఒక్కటైన చేస్తే అంతా నిన్నే గమనిస్తారు. చేసిన పని మంచిదని తెలితే తప్పకుండ అభినందిస్తారు. అయిన ఎవరో మెచ్చుకోవాలనో ప్రశంసలు కురిపించాలనో ఆశపడి పని చేయడం కన్న పని చేయడం నాకర్తవ్యం అనుకుని పనిచేస్తే పొంగిపోవడం, నీరసపడటం తప్పుతాయి. మనం చేసిన పనిపై మనసున నొచ్చుకునేలా ఎవరైన మాట్లాడితే నిరాశలో కుంగిపోనక్కర్లేదు. అవతలి వాడికి అలా వ్యాఖ్యానించే అవకాశం ఎక్కడ ఇచ్చామని ఆత్మవిమర్శ చేసుకుని దాన్ని దిద్దుకుంటే ఇంకోసారి వారికి మాట అనే అవకాశం లేకుండపోతుంది. విమర్శించే వారుంటే మా ఇంటి ముందు ఇళ్లు కట్టించి కూర్చోబెట్టుకుని రోజు తిట్టించుకుంటానంటాడు కబీరుదాస్. తిట్లు, శాపనార్థాలు మనస్సు బాగు చేయడానికి వచ్చే సలహాల వంటివే. కాకపోతే ఇవి సరళంగా, సౌమ్యంగా కాకకాస్త వేడిగా ఉంటాయంతే.



కబీర్‌దాస్

మినీ లోకం



మలేరియా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

మలేరియా అదనపు సంచాలకులు ప్రభావతి

భద్రాచలం: మలేరియాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామని మలేరియా అదనపు సంచాలకులు డా. ఎస్. ప్రభావతి పేర్కొన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు, సబ్ యూనిట్ ఆఫీసర్లకు, సూపర్‌వైర్లకు అవగాహన సదస్సు, ఎగ్జిబిషన్, వర్కుషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ ప్రభావతి మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నివారణకు మలేరియా సిబ్బంది చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోదకాలు, జీకా వ్యాధులకు సంబంధించిన పూర్తి సమాచారం వైద్యులుకు సిబ్బందికి అవగాహన ఉండాలని అన్నారు. 2022 కల్లా మలేరియా కేసులు లేకుండా చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సింగరాజు, ఎన్‌వీబీ డీసీసీ స్టేట్ కన్సల్‌టెంట్ సంజీవరెడ్డి, సైదులు, వీబీడీ కన్సల్‌టెంట్ తిరుపతి, ఎంవో వెంకటేశ్వర్లు,బన్సీలాల్ పాల్గొన్నారు.



వర్క్‌షాపును ప్రారంభిస్తున్న ప్రభావతి

స్వాతంత్ర్య వేడుకలపై కలెక్టర్ సమీక్ష

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం సమీక్ష జరిపారు. కలెక్టరేట్ సమావేశపు హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరయ్యారు. అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఉత్తమసేవలు అందచేసిన ప్రభుత్వ సిబ్బందికి ప్రశంసా పత్రాలు జారీ చేసేందుకు జాబితాను ఈనెల8లోగా కలెక్టర్ కార్యాలయంలో అందచేయాలన్నారు. గడువు అనంతరం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే ఎగ్జిబిషన్ స్టాళ్ల ఏర్పా టు చేయాలని, స్టాళ్ల ఏర్పాటు చేసే అధికారులు ముందుగానే స్టాలు కేటాయింపు తీసుకోవాలని వివరించారు. విద్యార్థులచే దేశభక్తి గీతాలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనిజిల్లా విద్యా శాఖాధికారికి సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా సంబంధించిన ఫొటోలు 8వ తేదీలోగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో అందచేయాలని, అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను తెలియచేసే విధంగా డీపీఆర్‌వో ఛాయచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈసమావేశంలో సంయుక్త కలెక్టర్ రాంకిషన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.కిరణ్‌కుమార్, ఆర్డీవో రవీంద్రనాధ్, డీఎస్పీ సురేంద్రనాధ్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సమావేశానికి హాజరైన వివిధశాఖల అధికారులు

సమస్యలను అధిగమించాలి

● గురుకులం సెక్రటరీ ప్రవీణ్‌కుమార్

పాల్వంచరూరల్: గురుకులాల్లో స్వల్పంగా ఉన్న సమస్యలను అధిగమించి ముందుకు సాగాలని విద్యార్థులకు రాష్ట్ర గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. పాల్వంచలోని గురుకులం కళాశాలలను సందర్శించారు. కొన్ని సమస్య లు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకూడదని సూచించారు. ఉన్నతమైన భవిష్యత్తు కోసం విద్యార్థి దశ నుంచి ఆలోచించాలని అన్నారు. ఈ ఏడాది గురుకులాల్లో ప్రవేశించేందుకు ఎక్కువ మంది విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. గతసంవత్సరం గురుకులాల విద్యార్థులు ఐఐటీ, మెడిసిన్ సీట్లు సాధించటం గర్వకారణమన్నారు. ఉపాధ్యా యులు విద్యార్థులకు మెరుగైన విద్య అందించే దిశగానే ఆలోచించాలన్నారు. ప్రభుత్వం స్థానికంగా ఉండేందుకు అన్ని సదుపాయాలు కల్పించిందన్నారు. పాల్వంచ డిగ్రీ బాలికల కళాశాలలో రూ.70 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గురుకులం కో-ఆర్డినేటర్లు బుర్హాన్, ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రశంసాపత్రం ఇస్తున్న ప్రవీణ్‌కుమార్

వైద్యుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: పాల్వంచ, అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో గైనకాలజిస్ట్, అనస్తీషియా వైద్యుల పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన పని చేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కోరారు. పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని చేసే వారికి లక్షరూపాయలు, అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వారికి రూ.1.30వేతనం చెల్లించ నున్నట్లు చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 10లోపు కొత్తగూడెంలోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనార్ధన్‌రావుకు దరఖాస్తులు అందజేయాలన్నారు.

బంగారు కిరీటానికి రూ.1.11లక్షల విరాళం

భద్రాచలం:భద్రాచలంలోని సాయిబాబా వారికి బంగారు కిరీటం తయారు చేయించేందుకు రూ.1,11,116 విరాళంగా అందినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మాగంటి సూర్యం తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా ఉదయం బాబాకు పాలతో అభిషేకం నిర్వహించి నూతన వస్త్రాలు అలంకరింపజేశారు. అష్టోత్తరనామార్చన నిర్వహించారు. భద్రాచలంలో ఉల్లిపాయల వ్యాపారస్తులు చిన్నాల సత్యనారాయణ,లక్ష్మి దంపతుల కుమారుడు చిన్నాల రామారావు ఈవిరాళం అందజేశారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించారు. అర్చన చేసి అననంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

● ఏపీలోని చింతలపూడికి తరలించే యత్నం

చంద్రుగొండ:అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం తెల్లవారు జామున పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతలపూడికి చెందిన వాసు లారీలు ఏర్పాటు చేశాడు. ఏన్కూరు మండలానికి చెందిన కూరాకుల రమేష్ 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని 47 సంచుల్లో కొనుగోలు చేశాడు. సమాచారం తెలుసుకున్న చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో లారీని అడ్డుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ కంచర్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

రైతు కుటుంబానికి ఆర్థిక చేయూత

బూర్గంపాడు: రైతు కుటుంబానికి మంజూరైన ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు గురువారం అందజేశారు. 2012 నవంబర్ 3న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన చిక్కాల రాఘవులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన ఆర్థిక సాయం రూ.50వేలను మృతుడి భార్య నాగరత్నానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చరణిబాబు, ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — గౌతమ్‌చంద్
- సీతారామ — ఫిదా

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386

ఎంపీడీవో : 9440906951

ఎంఈవో : 9959087110

సీఐ బయ్యారం : 9440795328

ఎస్ఐ, కరకగూడెం:9440904284

ఎస్ఐ బయ్యారం:9440904283

రేంజ్ అధికారి : 9440816277

విద్యుత్ ఏడీఈ : 9440811536

వెలుగు ఏపీఎం : 9704789715

సీడీపీవో : 7095556826

పీఆర్ ఏఈ : 9959156956

ఇరిగేషన్ ఏఈ : 9652177622

ఐటీడీఏ ఏఈ : 8142574999

వ్యవసాయాధికారి : 72888942


మరమ్మతులతోనే సరి..

● ప్రకటనలకే పరిమితమైన ఎల్ఈడీ బల్బులు ● ఇదీ మణుగూరు సెంట్రల్ లైటింగ్ దుస్థితి



మరమ్మతులు నిర్వహిస్తున్న దృశ్యం

మణుగూరు రూరల్: మణుగూరు పట్టణంలోని హైమాస్ట్ లైట్లు నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. అధికారులు వెలుగులు విరజిమ్మటం ఏమో కానీ.. నిర్వహణ ఖర్చు మాత్రం వెలిగిపోతోంది. పట్టణంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన సందర్భంలో ప్రజలు ఆనందానికి గురయ్యారు. ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు. ఏడాది తిరగకుండానే సెంట్రల్ లైటింగ్ మరమ్మతులకు గురైంది. ఇక నాటినుంచి నేటి వరకు అది మరమ్మతులకు గురవుతూనే ఉంది. అనేక స్తంభాలకు ఒకే బల్బు వేలుడుతూ కనిపిస్తోంది. ఆ నాటి నుంచి పూర్తి స్థాయిలో వెలుగులు విరజిమ్మిన దాఖలా లేదు. 2005 సంవత్సరంలో మణుగూరు పట్టణంలో హైమాస్ట్ లైట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం, పనులు ప్రారంభించడం జరిగింది. ఎట్టకేలకు 2008లో పనులు పూర్తి కావడంతో హైమాస్ట్ లైట్లతో పట్టణంలో వెలుగులు విరజిమ్మాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల, నాణ్యత కొరవడిన కారణంగా ఏడాది తిరగకముందే లైటింగ్ మరమ్మతులకు గురైంది. ఇక అప్పటినుంచి ఒక ప్రాంతంలో వెలిగితే మరో ప్రాంతంలో వెలగకపోవడం, స్తంబానికి ఓ వైపు మాత్రమే లైట్లు వెలగడం తదితర సిత్రాలు ఆవిష్కృతమవుతున్నాయి. ఎప్పటికప్పుడు మరమ్మతులతో మునిసిపల్ సిబ్బంది కాలం వెల్లదీస్తున్నారు. ఇవి పూర్తి స్థాయిలో వెలగాలంటే గతంలో వేసిన కేబుల్ స్థానంలో కొత్త కేబుల్ వేయాల్సిందేనని నిపుణులు చెపుతున్నారు. దానికి రూ.లక్షల్లో నిధులు అవసరమవుతాయంటున్నారు.



స్తంభాలకు ఒకే బల్బు ఉన్న దృశ్యం

రూ.5 లక్షల విలువైన కేబుల్ కావాలి

రామన్న, మున్సిపల్ ఏఈ

పూర్తిస్థాయిలో సెంట్రల్ లైటింగ్ వెలగాలంటే కాలిపోయిన పాత కేబుల్ స్థానంలో రూ.ఐదు లక్షల విలువైన ఫోర్‌కోర్ ఆర్మూర్ కేబుల్ అవసరం. మొదటి విడతగా కార్పొరేషన్‌లకు ఎల్ఈడీ బల్బులు ఇస్తున్నారు. రెండో విడత మునిసిపాలిటీలకు ఇస్తారు. దానిలో భాగంగా మణుగూరు మునిసిపాలిటీకి రెండో విడతలో ఎల్ఈడీలు వస్తాయి.

వైద్యఖర్చులకు 'వాసవి' సాయం

మణుగూరురూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న మునిసిపల్ పరిధిలోని దేవమ్మ అనే మహిళకు వాసవీక్లబ్ సభ్యులు రూ.రెండు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమె భర్త కొండయ్యకు ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ గుప్తా, నర్సింహారావు, రామారావు, నాగేశ్వరరావు, నర్సింహారావు, శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో తనిఖీలు

గుండాల: సత్తుపల్లిలో దొంగ పాస్ పుస్తకాలతో రుణాలు పొందిన వ్యవహారం నేపథ్యంలో అధికారులు వివిధ బ్యాంకుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. మండలంలోని కాచనపల్లి ఎస్‌బీఐలో గురువారం ఆళ్లపల్లి తహసీల్దార్ బి.హరిచంద్, కాచనపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తనిఖీలు చేశారు. లబ్ధిదారుల పాస్ పుస్తకాలు, వన్‌బీలు, పహాణీలను క్షుణ్ణంగా పరిశీలించారు.

'సబ్‌స్టేషన్ కార్మికులను క్రమబద్ధీకరించాలి'

మణుగూరు: విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని సబ్‌స్టేషన్ కాంట్రాక్ట్ కార్మికులు డి.రాందాస్, దుంపటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిట్ అగ్రిమెంట్ విధానంలో ప్రతి సబ్‌స్టేషన్‌లో పనిచేసే లైన్‌మెన్‌ల సంఖ్యను కాంట్రాక్టు కార్మికులను సహాయకులుగా నియమించుకుంటారన్నారు. ఇప్పటి వరకు తమకు గుర్తింపు లేదని, కేవలం నెలకు రూ.వేయి రూపాయాల వేతనానికి పనిచేస్తున్నామని, అదీ ఆరు నెలలకు ఒకసారి వేతనం ఇస్తున్నారని వాపోయారు. ఎవరైనా ప్రశ్నిస్తే.. పనిలో నుంచి తీసివేస్తున్నారని ఆరోపించారు. తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ తమను క్రమబద్ధీకరించక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా తమను కార్మికులుగా గుర్తించి తగు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కార్మికులు కె చిన్నఖాసిం, ఎ.ఏడుకొండలు, ఉపేందర్, విజయ్, స్వామి, ఆదినారాణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్‌స్టేషన్ కార్మికులు

పంప్ హౌజ్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీపీ

అశ్వాపురం: మండల పరిధిలోని బీజీ కొత్తూరు వద్ద నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌజ్ నిర్మాణాన్ని గురువారం ఎంపీపీ అధ్యక్షుడు కొల్లు మల్లారెడ్డి పరిశీలించారు. పనుల వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పంపు హౌజ్‌లో చేపడుతున్న బ్లాస్టింగ్ వల్ల బీజీ కొత్తూరు గ్రామస్థులకు ఇబ్బందిగా మారిందని, స్థానికులు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో నెల్లిపాక సింగిల్ విండో ఛైర్మన్ మర్రి మల్లారెడ్డి మేరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శంభోరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శంకర్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

మణుగూరు రూరల్: సమితిసింగారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కుంజా శంకర్ మృతికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు. గురువారం సబ్‌స్టేషన్ రోడ్‌లోని ఆయన నివాసగృహంలో శంకర్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే పాయం, ఆయన సతీమని పాయం ప్రమీల సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. అనంతరం శంకర్ భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన పగిడేరుకు తరలించారు. శంకర్ మృతదేహాన్ని గురువారం పలు పార్టీల నేతలు సందర్శించి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఈరెల్లి సత్యనారాయణ. యాదగిరి గౌడ్, కలగూర శంకర్, టీఆర్ఎస్ నాయకులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, కుర్రి నాగేశ్వరరావు, టీడీపీ నేతలు వట్టం నారాయణ దొర, కొరం పాపారావు తదితరులు మృతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

'మునిసిపల్ కార్మికులకు వేతనాలివ్వాలి'

మణుగూరు రూరల్: మణుగూరు మునిసిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఐకేపీ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బండి రాజేష్ డిమాండ్ చేశారు. వేతనాలివ్వాలని డిమాండ్ చేస్తూ.. గురువారం మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పల్లపు నాగేశ్వరరావు,సత్యనారాయణ, నర్సింహారావు, రమాదేవి, రాధ, లక్ష్మీనారాయణ, గంగయ్య, సైదులు, దుర్గా, చంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారమే పదోన్నతులు కల్పించాలి

మణుగూరు: ఏజెన్సీ ప్రాంతాల్లో హైకోర్టు ఉత్తర్వు ల ప్రకారం అన్ని క్యాడర్లలో కచ్చితంగా గిరిజనులకే పదన్నోతులు కల్పించాలని టీటీఎఫ్ మండల అధ్యక్షుడు భూక్య శంకర్ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన మండల శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. దుమ్ముగూడెం మండలంలో జీవోకు విరుద్ధంగా పదోన్నతి కల్పించడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపి, ఎ.కిషన్, రవికుమార్, రాందాస్, బాలాజీ, వీరన్న, సుధాకర్, వస్రాం, హతిరాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

సారపాక: కమ్యూనిస్టు పార్టీపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం సారపాక కార్యదర్శి సరోజని మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని, రానున్న రోజుల్లో తెరాసకు ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, మల్లికృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాలరావు, ఎస్డీ హుస్సేన్, రమణ, అప్పారావు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

తల్లిదండ్రులకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి అప్పగింత

దుమ్ముగూడెం: మండలంలోని ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల నుంచి పారిపోయిన దబ్బనూతకు చెందిన విద్యార్థి సోందె యశ్వంత్‌ను గురువారం పోలీసులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. యశ్వంత్ పది రోజుల క్రితం ఆశ్రమ పాఠశాల నుంచి పారిపోయాడు. గురువారం భద్రాచలంలో దొరికిన ఆ బాలుడిని ఎస్ఐ బాలకృష్ణ అతడి తల్లిదండ్రులకు అప్పగించాడు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబ్‌లు కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- విజయభాస్కర్ దువ్వాడ జగన్నాథం
- గోపాలకృష్ణ దువ్వాడ జగన్నాథం
- శివం (సారపాక) బాహుబలి

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజ్అధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజ్ సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

చచ్చినా.. జాగా లేదాయె..!

- మేడువాయి కాలనీలో శ్మశానవాటిక లేక అవస్థలు
- తాలిపేరు వాగులోనే అంత్యక్రియలు



ఇదే మేడువాయి కాలనీ

చర్ల: ఆ ఊరిలో మనిషి చనిపోయాడు అనే భాధ కన్నా, మృత దేహాన్ని ఖననం చేయడానికే పడే బాధే ఎక్కువ. మనిషి చనిపోతే ఆరు అడుగులు నేలకోసం పరుగులు పెట్టాల్సిందే. నేల చూపించండి మహాప్రభో అంటూ విలపించినా పట్టించుకొనే వారే ఉండరు. ఇదీ చర్ల మండలం పరిధిలోని మేడువాయి కాలనీ వాసులు గత రెండు సంవత్సరాలుగా పడుతున్న ఖననం కష్టాలు ఇవీ... కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరిలో 95 శాతం ఎస్సీ కుటుంబాలు ఉండగా మరో 5 శాతం ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వీరు గత 30 సంవత్సరాలుగా అక్కడే నివాసం ఉంటున్నారు. వీరు అంతా కూలి పనులు చేసుకునే వారే. కొంత కాలంగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఖననం చేసేందుకు స్థలం లేక..

మేడువాయి కాలనీ వాసులు గ్రామంలో శ్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న స్థలం కాల క్రమేనా కబ్జాకి గురైందని గ్రామస్థులు గద్దల శ్రీను, మడిపల్లి మంగమ్మ, చెన్నం కన్నారావు, గద్దల చిన్నక్క ఆరోపించారు. శవాన్ని ఖననం చేసేందుకు ఆరు అడుగులు నేల కూడా లేదని వాపోయారు. గత్యంతరం లేక తాలిపేరు నీటిలోనే దహన సంస్కారాలు చేస్తున్నామని వాపోయారు. తాము పడుతున్న భాదలు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వర్షాకాలం ఎవరైనా చనిపోతే తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. శ్మశాన వాటిక లేక తాలిపేరు వాగులోకి వెళ్లేందుకు రహదారి లేక పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతున్నారు.



ఇక్కడే అంత్యక్రియలు నిర్వహించేవారమని చెపుతున్న గ్రామస్థులు



ప్రస్తుతం ఈ వాగు ఒడ్డనే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు

'నందీశ్వరుడి సేవలు మరువ లేనివి'

చర్ల: నిరుపేదలకు దేవభక్తుని నందీశ్వరుడు చేసిన సేవలు మరువ లేనివని స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నానిమాద్రి కృష్ణార్జునరావు అన్నారు. నందీశ్వరుడి కళాభవన్‌లో గురువారం దేవభక్తుని నందీశ్వరుని 30 వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం రాహుల్ విజ్ఞాన్ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు హెచ్‌జీవీ ప్ర సాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణార్జునరావు మాట్లాడారు. ప్రతీ వ్యక్తికి సాయం చేయాలని తపన పడే వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పదవ తరగతి చదివి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను నగదు పురస్కారాలతో సత్కరించారు. అనంతరం రాహుల్ విజ్ఞాన్ విద్యార్థులు సాంసృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వర్ధతి సభలో ప్రముఖులు సీవీకే రావు, రాహుల్ విజ్ఞాన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పురస్కారాలు అందిస్తున్న దృశ్యం

గిరిజన మహిళను మోసం చేసిన..

కానిస్టేబుల్‌ను అరెస్టు చేయాలి: జీఎస్పీ

బూర్గంపాడు: గిరిజన మహిళను మోసం చేసిన కానిస్టేబుల్ ప్రసాదరావును అరెస్టు చేయాలని గోండ్వాన సంక్షేమపరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని అడవి బిడ్డలను అనునిత్యం వంచిస్తూనే ఉన్నారన్నారు. ఈ తరహా బాధితులు వందలాది మంది ఉన్నారని వాపోయారు. మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి గురువారం బాధితురాలిని పరామర్శించారు. కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేసి.. బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు.



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

తల్లిపాలపై అవగాహన

దుమ్ముగూడెం: మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రాజేశ్వరి మాట్లాడారు. గర్భిణీ, బాలింతల గృహాలను సందర్శించి తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై తెలియజేయాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. గర్భిణీగా ఉన్న సమయంలోనూ, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని కోరారు. పౌష్టికాహార విలువలను తెలియజేయాలని ఆమె కోరారు. ఇందుకు అంగన్‌వాడీలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో రమాదేవి, వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో

ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

భద్రాచలం: సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు ఏజె రమేష్ మాట్లాడారు. కేసీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. కేజీ నుంచి పీజీ విద్య అమలు చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరు చేయాలని స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నందున సీపీఎం ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, మాధవరావు, ఆర్.ధనలక్ష్మి, నాని పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనంచేస్తున్న దృశ్యం

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం: మండల పరిధి ములకపాడులో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. కమ్యూనిస్టులతో పెట్టుకుంటే రాజకీయ పతనం ఖాయమని మండల కార్యదర్శి సరియం కోటేశ్వరావు హెచ్చరించారు. ప్రశ్నించే గొంతును అణిచివేసే దోరణిని మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు వంశీ, రాజమ్మ, చంటి, వెంకటనర్స య్య, నాగరాజు, శంకర్, కనకారావు పాల్గొన్నారు.

రాజమండ్రికి బస్ సర్వీస్ ప్రారంభం

చర్ల: చర్ల నుంచి రాజమండ్రికి గురువారం ఆర్‌టీసీ బస్ సర్వీస్ ప్రారంభమైంది. ఈ సర్వీస్‌ని చర్ల ప్రజాప్రతినిధులు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌టీసీ అధికారులు మాట్లాడుతూ ప్రయాణికుల కోరిక మేరకు రాజమండ్రికి బస్‌సర్వీస్ ని ప్రారంభించామని అన్నారు. ప్రతీ రోజు ఉదయం 9.15 కి చర్ల బస్టాండ్ నుండి ఈ బస్సు బయలు దేరుతుందని అన్నారు. అవసరాన్ని బట్టి వేళల్లో మార్పులు కూడా చేస్తామని తెలిపారు. త్వరలో చర్ల నుంచి హైదరాబాద్ కు సూపర్ లగ్జరీ సర్వీస్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి జ్యోతీర్మయి, జడ్పీటీసీ సభ్యురాలు తోటమళ్ల హరిత, ఎంపీపీ అధ్యక్షుడు కొదండరామయ్య, ఆర్టీసీ పీఆర్‌వో అల్లం నాగేశ్వరావు, వోపీఆర్ఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సర్వీసును ప్రారంభిస్తున్న దృశ్యం

784కు చేరిన నకిలీ పాస్‌పుస్తకాలు



సత్తుపల్లి ఎస్‌బీఐ (ఏడీబీ)

- తాజాగా ఎస్‌బీఐ (ఏడీబీ)లో పది, ఆంధ్రాబ్యాంకులో 18 గుర్తింపు
- చివరి దశకు చేరిన పాస్‌పుస్తకాల పరిశీలన
- మూడు కేసుల నమోదు

సత్తుపల్లి: నకిలీపాస్ పుస్తకాల ఘటనలో సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ (ఏడీబీ)లలోనూ, మండలంలోని గంగారంలోని ఏపీజీవీబీలలో అధికారులు రుణాలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. సత్తుపల్లి సొసైటీ, గంగారం ఏపీజీవీబీలలో ఎటు వంటి నకిలీ పాస్‌పుస్తకాలు దొరకలేదు. సత్తుపల్లిలోని ఎస్‌బీఐ (ఏడీబీ) తొమ్మిది, ఆంధ్రా బ్యాంకులో 18నకిలీ పాస్‌పుస్తకాలను అధికారులు కనుగొన్నారు. సత్తుపల్లిలోని బ్యాంకుల్లో మొత్తం నకిలీల సంఖ్య 784కు చేరింది. సత్తుపల్లిలో డాక్యుమెంట్ల పరిశీలన పూర్తి అయింది. పెనుబల్లి మండలంలోని డీసీసీబీ లో అన్ని ఫైళ్లు సక్రమంగానే ఉన్నట్లు గుర్తించారు.

మూడు కేసులు నమోదు

ఐవోబీలో డాక్యుమెంట్ల పరిశీలన సందర్భంగా పెద్ద సంఖ్యలో నకిలీ పాస్‌పుస్తకాలు దొరకటంతో మొదట ఒక కేసు నమోదు చేశారు. సిండికేట్ బ్యాంకులో మరోకేసు నమోదు చేశారు. యూనియన్ బ్యాంకులో 87నకిలీ పాస్‌పుస్తకాలకు సంబంధించి మూడో కేసు నమోదైంది. మొత్తంగా మూడు కేసులు నమోదయ్యాయి. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకులకు సంబంధించి కూడా కేసులు నమోదయ్యే అవకాశం ఉంది. 420, 468, 471, 120(బి) సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు.

కొనసాగుతున్న బ్యాంకుల్లో తనిఖీలు

దమ్మపేట: ఎస్‌బీఐ దమ్మపేట శాఖలో ఫైళ్ల తనిఖీ గురువారం కొనసాగాయి. దీనిపై విచారణాధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ రెండు రోజులుగా మొత్తం 120ఫైళ్లను తనిఖీ చేసామన్నారు. మరింత లోతుగా పరిశీలించాల్సిన ఫైళ్లను మరోసారి పరిశీలిస్తామన్నారు. ఇప్పటివరకు నకిలీ ఫైళ్లు దొరకలేదని తెలిపారు. పాస్‌పుస్తకాలను, ఈ-పహాణీలను, కంప్యూటర్ 1-బీలను తనిఖీ చేస్తున్నామన్నారు.

దొరికినంత దోచుకున్నారు

- చాంతాడులా 'రుణమాయ' నిందితుల జాబితా
- పలు ప్రాంతాలకు విస్తరించిన కుంభకోణం
- నిందితులను గుర్తిస్తున్న పోలీసులు
- హైదరాబాద్, నూజివీడుల్లో నకిలీ పాస్‌పుస్తకాలకు రూపకల్పన?
- సత్తుపల్లిలో ప్రింటింగ్...



ఆంధ్రాబ్యాంకులో ఫైళ్లు పరిశీలిస్తున్న అధికారులు

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన వ్యవహారంలో అక్రమార్కుల జాబితా చాంతాడంతవుతోంది. సత్తుపల్లిలోని పలు బ్యాంకుల్లో వెలుగు చూసిన ఈ దందా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. 'తిలా పాపం తలా పిడికెడు' అన్న చందంగా అన్ని స్థాయిలో అక్రమార్కులు దొరికినంత దోచుకున్నారనితెలుస్తోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారులే అవాక్కయ్యేలా అక్రమాల పర్వం వెలుగులోకి వస్తుండటమే ఇందుకు నిదర్శనం. ప్రధాన నిందితుల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. బ్యాంకుల్లో రుణాలు ఇప్పించేందుకు అవసరమైన పాస్‌పుస్తకాలు తయారు చేయడం నుంచి బ్యాంకులు, వివిధ శాఖల అధికారుల సంతకాలు ఫోర్జరీ వరకూ అన్నింటిల్లో నిందితులు చేతివాటాన్ని ప్రదర్శించారు. మొదట ఇండి యన్ ఓవర్సీస్ బ్యాంకు సత్తుపల్లి బ్రాంచిలో బయట పడిన అక్రమాలు పట్టణంలోని సిండికేట్, యూనియన్, ఆంధ్రా, ఎస్‌బీఐ (గతంలో ఎస్‌బీహెచ్ ఏడీబీ) బ్యాంకుల్లో కూడా వెలుగు చూశాయి.

అక్రమాలు ఇలా..

మొదట బ్యాంకు రుణం అవసరమైన వారికి నిందితులు ఎరవేస్తారు. ఇతర బ్యాంకుల్లో రుణాలు ఉన్నా మళ్లీ వేరే బ్యాంకు నుంచి రుణం ఇప్పిస్తామంటూ బేరాలకు దిగుతారు. ఒక వ్యక్తి తనకు ఉన్న అసలు పాస్‌పుస్తకాన్ని ఒక బ్యాంకులో పెట్టి రుణం తీసుకొని ఉంటే సదరు వ్యక్తికి సంబంధించిన మరో నకిలీ పాస్ పుస్తకం తయారు చేసి బ్యాంకులో పెట్టి రుణం ఇప్పిస్తారు. పాస్‌పుస్తకాలు కొరత ఉంటే నకిలీ పాస్‌పుస్తకాలు ముద్రించి వాటిలోనే వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ సంతకాలు చేసి మరీ ఇస్తారు. ఈ క్రమంలో బ్యాంకుల నుంచి నోడ్యూస్ అవసరమైతే ఆయా బ్యాంకుల ప్రొఫార్మపై అన్ని బ్యాంకుల స్టాంపులు తయారు చేసి ముద్రించి అక్కడ బ్యాంకు అధికారులు, సిబ్బంది సంతకాలు కూడా అక్రమార్కులే చేసి నోడ్యూస్ కూడా సిద్ధం చేస్తారు. ఇలా అన్ని కోణాల్లో బ్యాంకుకు అవసరమైన డాక్యుమెంట్లు నకిలీ, ఫోర్జరీ రూపంలో తయారవుతాయి. ఇందుకోసం వినియోగించిన మీసేవ పహాణీలు కూడా నకిలీవేనని అధికారులు గుర్తించారు.

ఎందరో నిందితులు..

అక్రమాలకు పాల్పడిన వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనే విషయం దర్యాప్తు అధికారులకు అర్థమైంది. దీంతో మరింత లోతుగా.. వేగంగా విచారణ జరుపుతున్నారు. ఓ వైపు బ్యాంకుల్లో డాక్యుమెంట్లను ప్రత్యేక అధికారుల బృందం పరిశీలిస్తుంటే.. మరో వైపు నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు ఎక్కడ తయారయ్యాయి? అవి ఎవరెవరు తయారు చేశారు..? ఈకేసులో ప్రధాన నిందితులు ఎవరు..? అనే అంశాలపై ఆరా తీస్తూ నిందితుల కోసం గాలిస్తూ వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. అవసరమైతే రుణ గ్రహీతలను పిలిపించి విచారిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడిన వారిలో పలు ప్రాంతాలకు చెందిన వారున్నట్టు గుర్తిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన కొందరు ఇందులో కీలక పాత్ర పోషించినట్లు చెపుతున్నారు. అంతేకాదు హైదరాబాద్, నూజివీడులలో నకిలీ పాస్‌పుస్తకాలు డిజైన్ చేసి మెయిల్‌లో పంపగా వీటిని సత్తుపల్లికి చెందిన వ్యక్తులు కలర్ ప్రింటింగ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. బ్యాంకులకు సంబంధించిన స్టాంపులు తయారు చేసిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. అనేక ప్రాంతాల నుంచి అసలు పాస్‌పుస్తకాలు తెచ్చి అక్రమార్కులకు విక్రయించిన వారు కూడా ఉన్నారు. మీ సేవా నుంచి పహాణీలు కూడా సమకూర్చిన వారు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అక్రమంగా రుణాలు పొందటానికి అనేక మంది నిందితులు తమ వంతు అక్రమాలకు పాల్పడ్డారు.

ఆధార్, ఫొటోలు ఉంటే రుణం

ఆర్థిక అవసరాలున్న వారికి గుర్తించి కొందరు అక్రమంగా రుణాలు ఇప్పిస్తామని వలవేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టుఫోటో ఉంటే చాలు మీకు రుణం వస్తుందంటూ నమ్మిస్తారు. ఎన్నికల సమయంలో రుణమాఫీ కూడా వర్తిస్తుందని చెపుతూ కొందరికి ఈ రకంగా పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకొని రుణాలు ఇప్పించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు కొందరు వ్యక్తులు బినామీల పేరుతోనూ, అసలు భూమి లేని కూలీల పేరుతో కూడా రుణాలు పొందినట్టు చెబుతున్నారు. దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికిచెందిన శ్రీను ఈ రకంగా పెద్ద మొత్తంలో బినామీ రుణాలు పొందినట్లు ప్రచారం జరుగుతోంది. పోలీసులు మాత్రం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

15మంది విద్యార్థినులకు అస్వస్థత

- ఏన్కూరు కస్తూర్బా పాఠశాలలో కలకలం
- నాణ్యతలేని భోజనమే కారణం
- ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆగ్రహం





విద్యార్థినులకు చికిత్స చేస్తున్న దృశ్యం, భోజనం రుచిచూస్తున్న ఎమ్మెల్యే

ఏన్కూరు: నాణ్యతలేని భోజనం కారణంగా 15మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా ఏన్కూరు కస్తూర్బా బాలికల పాఠశాలలో జరిగింది. వీరికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యచికిత్సలు చేయించారు. పాఠశాలలో బుధవారం రాత్రి భోజనం చేసిన తర్వాత 15మందికి కడుపునొప్పి, వాంతులు,విరోచనాలయ్యాయి. సరిగాలేని కూరలు, మెత్తబడిన అన్నం తినటంతో అనారోగ్యం పాలయ్యారు. వీరందరిని ఆరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు స్థానిక పీహెచ్‌సీలో వైద్యచికిత్సలు చేయించి పాఠశాలకు తీసుకువెళ్లారు.

మీ పిల్లలకైతే ఇలానే పెడతారా

- ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆగ్రహం

కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ప్రమోదీని, తహసీల్దార్ అరుణ, ఎస్ఐ తోట నాగరాజు, ఏఎంసీ చైర్మన్ సక్రునాయక్ పాఠశాలను సందర్శించారు. వంట గదులను, వంటలను పరిశీలించారు. అన్నం, కూరలు సరిగా లేకపోవడంతో మీ పిల్లలకైతే ఇలానే పెడతారా అంటూ ఎమ్మెల్యే అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. స్టోర్‌రూమ్‌కు వెళ్లి కూరగాయలు, గుడ్లను చూశారు. అవి కూడా సరిగా లేకపోవడంతో పాఠశాల స్పెషలాఫీసర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్‌లో ఉన్న అధ్వాన పరిస్థితులపై జిల్లా అధికారులకు ఫోన్లో వివరించారు. మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజ నం పెట్టాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మున్ముందు ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

ఏన్కూరు బీసీ హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

ఏన్కూరులోని బీసీ బాలుర వసతిగృహం వార్డెన్ ప్రసాద్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఆయన స్థానంలో చిన్నకోరుకొండి హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న సైదులును తాత్కాలికంగా వార్డెన్‌గా నియమించారు. ఇప్పటివరకు పనిచేసిన ప్రసాద్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించాడని, హాస్టల్‌ను సరిగా పట్టించుకోవడం లేదని తదితర ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నారు. హాస్టల్‌లోకి బయట వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ గతనెలలో విద్యార్థి సంఘాలు ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంతోపాటు హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, విద్యార్థులు ఇబ్బందులకు గురికావడం తదితర విషయాలను కొన్నిరోజుల క్రితం ఏన్కూరు వచ్చిన జెడ్పీ చైర్‌పర్సన్ కవిత దృష్టికి పలువురు తీసుకువెళ్లారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారికి ఫోన్‌లో చెప్పారు. దీంతో వార్డెన్‌పై నివేదిక తయారుచేసి కలెక్టర్‌కు అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు వార్డెన్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య

కామేపల్లి: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గరిడేపల్లి గ్రామానికి చెందిన బోడ కృష్ణ కౌలుకు తీసుకున్న మూడెకరాల్లో పత్తివేశాడు. ఈ క్రమంలో గతేడాది చేసిన అప్పులు అలాగే ఉండటం, ఈసారి వేసిన పంట కూడా ఆశాజనకంగా లేకపోవటంతో ఆవేదన చెందాడు. గురువారం గ్రామ సమీపంలోని ఓ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

ముగిసిన మావోయిస్టు వారోత్సవాలు

- ఊపిరి పీల్చుకున్న పోలీసులు



ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసుల కూంబింగ్ (ఫైల్)

చర్ల: మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎలాంటి విధ్వంసకర ఘటనలకు పాల్పడకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు ప్రతీ ఏటా నిర్వహిస్తారు. ఉద్యమంలో పని చేస్తూ అమరులైన మావోలను గుర్తు చేసుకుంటారు. దండకారణ్యంలోని ప్రతీ గ్రామంలో వారు చేసిన త్యాగాలకు గుర్తుగా స్థూపాలు నిర్మిస్తారు. సభలు సమావేశాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు అన్నీ మావోయిస్టు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించే జూలై 28 నుంచి అగస్టు 3 తేదీల్లో నే కొనసాగిస్తారు. పోలీసులు చేరుకోలేని ప్రాంతాల్లో నే వీటిని నిర్వహిస్తారని సమాచారం. కాగా వారోత్సవాల నేపథ్యంలో దండకారణ్యంపై పోలీసులు దృష్టి సారించారు. ఎలాంటి విధ్వంసకర ఘటనలు జరగకుండా గాలింపు చర్యలు చేపట్టారు. భద్రాచలం ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం భూపాలపల్లి జిల్లా వెంకటాపురం, వాజేడులో తనిఖీలు నిర్వహించి అనుమానితులను ప్రశ్నించారు. వారం రోజుల్లో చర్ల మండలంలో ఒకర్ని, దుమ్ముగూడెం మండలంలో ముగ్గురు మావోయిస్టుదళ, మిలీషియా సభ్యుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఏ ప్రాంతంలోనూ మావోయిస్టులు విధ్వంసకర చర్యలకు పాల్పడకుండా చర్యలు తీసుకున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,600	4,800	5,000
మిర్చి	2,000	3,500	5,100
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	2,900	3,400	3,640
పెసలు	3,600	3,800	3,950
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	27	34
కొత్తగూడెం	27	32

ఆ స్టంట్ కుదరదిక..

- ఆరోగ్యశ్రీలో స్టెంట్ల వినియోగానికి మార్గదర్శకాలు
- ట్రస్టు పోర్టల్‌లో ధరలు
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన సీఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

గుండెకు అర్జెంటుగా స్టెంట్ వేయాల్సిందేనంటారు.. నిజంగా వేశారో లేదో మాత్రం తెలియదు..! ఒక్క స్టెంట్ రూ. రెండు లక్షలంటారు.. వాస్తవంగా దాని ధర ఎంతో మనకు తెలీదు..! చెప్పిన స్టెంట్ ఏదో..? వేసిన స్టెంట్ ఏదో..?? ఇన్ని సందేహాల నడుమ.. ఆసుపత్రులు చెప్పిందే రోగులు పాటించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిపై ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో కె.మనోహర్‌రావు స్పందించారు. స్టెంట్ల వినియోగాని కి సంబంధించిన మార్గదర్శకాలను ధరలతో సహా ట్రస్టు పోర్టల్‌లో ఉంచారు. స్టెంట్ల ధరలను, మార్గదర్శకాలను రోగులు చూసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

రోగుల అవసరాలను ఆసరాగా చేసుకొని సాగుతున్న స్టెంట్ల దందా మామూలుది కాదు. ఆపదలో ఉన్నవారి ఆరోగ్య పరిస్థితిపై భయపెట్టేలా రిపోర్టు చెబుతూ.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు అందినకాడికి దోచుకుంటున్నారు. ఆరోగ్యశ్రీకి అర్హత ఉన్నటువంటి ఆసుపత్రులో ఈ దందా యథేచ్ఛసాగు సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై ఇటీవల ఆంధ్రజ్యోతి 'అందినకాడికి దోచెయ్' శీర్షికన కథనం ప్రచురించింది.' స్టెంట్ల గురించి తెలియని గ్రామీణ ప్రజల నుంచి రూ.లక్షలు వసూలు చేస్తున్న వైనాన్ని కళ్లకు కట్టింది. ఒక్కటే స్టెంటు వేసి అటు ప్రభుత్వం నుంచి ఇటు రోగి కుటుంబ సభ్యుల నుంచి నగదు వసూలు చేస్తున్న విషయాన్ని తెలియజేసింది. దీనికి స్పందించిన ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తమ ప్రతినిధులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంకా ఆయన రూపొందించిన పలు మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి...

- లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ అందిస్తున్న సేవల గురించి రోగులకు ఆరోగ్యమిత్ర పూర్తిగా తెలపాలి. రోగి రిజిస్ట్రేషన్ సమయంలో, రోగులకు ఉచిత సేవలు, చికిత్సల గురించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేయాలి.
- రోగి తెలుపురంగు రేషన్‌కార్డు కలిగి ఉంటే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి, ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా స్టెంట్ వేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పేద రోగుల నుంచి డబ్బు వసూలు చేయకూడదు. రిజిస్ట్రేషన్ సమయం నుంచి డిశ్చార్జ్ వరకు ఏమైనా లోపాలు, డబ్బులు ఖర్చు పెట్టవలసిన అవసరం, వసూలు చేస్తున్నారా..? అన్న విషయాలపై ఆరోగ్యమిత్రలు రోగిని అడిగి తెలుసుకుని పంపించాలి.
- ఆరోగ్యశ్రీలో సంబంధిత ఆసుపత్రి డబ్బులు తీసుకొన్నా, రోగి డబ్బులు ఖర్చుపెట్టినా, సదరు ఆసుపత్రి క్లెయిమ్ పారితోషకాన్ని నిలిపేస్తారు. రోగికి తిరిగి డబ్బులు చెల్లించేవరకు ప్లాగ్ ద్వారా ఆపివేస్తారు. ఆ ఆసుపత్రి వసూలు చేసిన డబ్బుపై పదిరెట్లు డబ్బును పెనాల్టీగా వేస్తారు. ఒకవేళ ఆసుపత్రి వరుసగా డబ్బులు వసూలు చేసినట్టయితే ఈడీసీ ద్వారా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.
- ప్రతీ రోగికి వేసిన స్టెంటుకు సంబంధించిన వీడియో రికార్డును, స్టెంట్ పౌచ్, స్టెంట్ స్టిక్కర్, బార్‌కోడ్ నంబరుతో ఆసుపత్రి క్లెయిమ్ ద్వారా సమర్పించాలి. స్టెంట్ చికిత్స ఆధారాలను సంబంధించి ట్రస్టు స్పెషలిస్టు వైద్యులు క్షుణ్ణంగా ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి, పారితోషకాన్ని విడుదల చేస్తారు. ఒకవేళ అన్ని ఆధారాలు సమర్పించకపోయినట్టయితే ఆ క్లెయిమ్‌ను పెండింగ్‌లో ఉంచి సరైన ఆధారాలు సమర్పించాలని ఆసుపత్రికి తిరిగి పంపిస్తారు.
- ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు ఆసుపత్రిలో ఉన్నప్పుడు, సేవలు అందిన తర్వాతా డిశ్చార్జ్ సమయంలో ఆసుపత్రివారు ఏమైనా డబ్బులు వసూలు చేశారా..? పరీక్షలకు, మందులకు, ఇతరత్రా ఖర్చుపెట్టారా..? అనే విషయాలను ఆరోగ్యమిత్రలు, టీం లీడర్లు ప్రశ్నించి పంపిస్తారు.
- రోగి ఏమైనా డబ్బులు ఖర్చు పెడితే సంబంధిత బిల్లులు, రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకుని డబ్బులను తిరిగి ఇప్పిస్తారు. ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే సేవల్లో లోపాలు, డబ్బులు వసూలు చేసిన ఆసుపత్రుల యాజమాన్యాలను ఆరోగ్యశ్రీ ట్రస్టుకి పిలిచి, వారు సమర్పించే ఆధారాలను బట్టి చర్యలు తీసుకుంటారు.





టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసి వేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులద్దండి




బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

- **2013** — వరల్డ్ మాస్టర్స్ ఆఫ్ జూనియర్ గోల్ఫ్
- **2015** — జూనియర్ వరల్డ్ గోల్ఫ్ చాంపియన్‌షిప్
- **2016** — యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్
- **2017** — వెస్ట్‌బెంగాల్ జూనియర్ బాయ్స్ గోల్ఫ్ చాంపియన్‌షిప్

అక్రమార్కుల్లో దడ

● బ్యాంకుల్లో అధికారుల తనిఖీలు

● రికార్డుల పరిశీలన.. 'నకిలీ'ల గుండెల్లో రైళ్లు

ఇల్లెందు: బోగస్ పాస్‌పుస్తకాలు, నకిలీ పహాణీలతో బ్యాంకులను బురిడీ కొట్టించి రుణాలు పొందిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫలితంగా నకిలీల గుండెల్లో రైళ్ళు పడిగెడుతున్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పలు బ్యాంకుల్లో నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందారు. ఇది రెవెన్యూ అధికారుల పరిశీలనలో వెల్లడయ్యాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యాప్తంగా ఆరోపణలున్న మండలాల్లో రెవెన్యూ, పోలీసు అధికారుల బృందాలు సంయుక్త తనిఖీలు ప్రాంభించాయి. గురువారం గుండాల మండలం, కాచనపల్లి ఎస్‌బీఐలో, ఇల్లెందు పట్టణంలోని బ్యాంకులో రెవెన్యూ, పోలీసు అధికారులు పంట రుణాలు పొందినవారి వివరాలను పరిశీలించారు. ప్రధానంగా ఏజెన్సీ మండలాల్లో రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి యథేచ్ఛగా బోగస్ పహాణీలు జారీ చేశారన్న ఆరోపణలున్నాయి. వివిధ మండలాల్ల ప్రాబల్యం కలిగిన పార్టీల నాయకుల సిఫారసులతో సెంటు భూమి లేని అనేక మంది తప్పుడు సర్వేనెంబర్లతో, ఇతరుల నెంబర్లు నమోదు చేసి కొందరు రెవెన్యూ అధికారులు బోగస్ పహాణీలు, పాస్‌పుస్తకాలు జారీ చేసినట్లు సమాచారం. కొందరు బ్యాంకు అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై రూ. లక్షలు దండుకున్నారు.

ఇల్లెందు అక్రమాల నిలయం

బోగస్ పహాణీలతో బ్యాంకుల నుంచి రుణాలు పొందిన అక్రమార్కులు ఇల్లెందు మండలంలో అధికంగా ఉన్నట్టు అధికారవర్గాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో 2005 నుంచి 2015 వరకు పెద్ద ఎత్తున నకిలీలు బ్యాంకులకు కుచ్చు టోపీ పెట్టారు. గతంలో నకిలీ పహాణీలతో బోగస్ రైతులు పంట రుణాలు దండుకుంటున్న పరిణామాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలు ప్రచురించడంతో కొంత మేర 'నకిలీ' యత్నాలు తగ్గుముఖం పట్టాయి. ఇల్లెందు పట్టణంలోని ఆంధ్రాబ్యాంక్, ఎస్ బీఐ సుదిమళ్ల, పటేల్‌చౌక్ బ్రాంచ్‌ల్లో 2005 నుంచి 2015 వరకు రైతుల పేరిట రుణాలు పొందిన వారి జాబితాలు పరిశీలిస్తే నకిలీల గుట్టు రట్టు అవుతుందనడంలో అతిశయోక్తి కాకమానదు. ఈ మూడు బ్యాంక్‌ల పరిధిలోని వందలాది మంది నకిలీల గుట్టు బట్టబయలవుతుందని భావిస్తున్నారు. ఒక దశలో ఇల్లెందు కో ఆపరేటివ్ సొసైటీలో సైతం అక్రమార్కులు పంట రుణాల కోసం చేసిన యత్నాలు ఆంధ్రజ్యోతి బయటపెట్టడంతోబోగస్ దరఖాస్తులను పక్కకునెట్టారు. ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో భూములు ఎక్కడున్నాయో తెలియదు. అవి ఎవరివో, ఎవరి పేరిట పట్టాలు సృష్టించారో తెలియకుండానే రెవెన్యూ, బ్యాంకుల అధికారులు పర్సంటేజీలు దండుకొని రుణాలు మంజూరు చేశారు. ఫోటోలు ఒకరివి... భూములు మరొకరివి... నమోదుచేసి పహాణీలు, పాస్‌పుస్తకాలు సృష్టించారు. కొన్ని పార్టీల నాయకులు బ్యాంకుల్లో పైరవీలు చేసి అక్రమార్కులకు రుణాలు ఇప్పిస్తూ రూ. లక్షలు దండుకున్నారు.



అశ్వారావుపేట ఏపీజీవీబ్యాంకులో పట్టాదారు పాస్‌పుస్తకాలను పరిశీలిస్తున్న అధికారుల బృందం

కేసులు నమోదు

బోగస్ పాస్‌పుస్తకాలు, పహాణీలు సృష్టించి బ్యాంక్‌లను బురిడి కొట్టించిన వారిపై రెండేళ్ళ క్రితం ఇల్లెందు మండలానికి చెందిన వారిపై కాచనపల్లి పోలీసులు కేసులు సైతం నమోదుచేశారు. కొమరారం, మాణిక్యారం ఏరియాలకు చెందిన 10మందిపై ఈ మేరకు కేసులు నమోదుకావడం గమనార్హం.

రెండోరోజూ సాగిన పరిశీలన

● అధికారులు గోప్యతపై అనుమానాలు

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండలంలోని పలు బ్యాంకుల్లో కొందరు అక్రమ పద్ధతుల్లో పొందిన పాస్ పుస్తకాల ద్వారా రూ.లక్షల్లో రుణాలు తీసుకొన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో వెలుగు చూసిన రుణమాయతో అశ్వారావుపేట ప్రాంతంలో కూడా ప్రకంపనలు సృష్టిస్తోంది. రెండు రోజులగా అధికారులు బ్యాంకుల్లో పాస్‌పుస్తకాలను పరిశీలిస్తున్నారు. వివరాలు లీక్ కాకుండా గోప్యత పాటిస్తున్నారు. దీనిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

విచారణ సజావుగా సాగేనా?

దమ్మపేట మండలంలో నకిలీ పాస్‌పుస్తకాలు వెలుగులోకి రావడంతో కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి బ్యాంకుల్లో రుణాలను పొందిన పాస్‌పుస్తకాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గురువారం రెండో రోజూ అధికారులు తనికీలు చేశారు. తనిఖీల్లో రెవెన్యూ అధికారులే వుండటంతో పట్టాల జారీలో అక్రమాలు, విస్తీర్ణంలో మర్పులు వంటి విషయాలు వెలుగు వస్తాయో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డిటెన్షనే ఉత్తమం

● మెరుగైన ఫలితాలకు అదే మార్గం

● విద్యార్థులు ప్రతిభావంతులవుతారు

● లిప్స్, 3ఆర్‌పై చిత్తశుద్ధి అవసరం

● ఉపాధ్యాయుల మనోగతం..

కొత్తగూడెం అర్బన్: డిటెన్షన్ విధానంపై విద్యావ్యవస్థలో చర్చనీయాంశంగా మారింది. కనీస పరిజ్ఞానం, సామర్థ్యాలు లేని విద్యార్థులను పై తరగతులకు పంపడం వల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా వ్యవస్థపై భారం పడుతోందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నాన్ డిటెన్షన్ విధానం కొనసాగుతోంది. ఫలితంగా 1- 8వ తరగతి వరకు కనీస సామర్థ్యాలు ఉన్నా లేకపోయినా పై తరగతులకు పంపుతున్నారు. దీని వల్ల తొమ్మిదో తరగతికి వచ్చే నాటికి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేకపోవడం వల్ల అదనపు బాధ్యతలు, బోధనలు, (లిప్స్, 3ఆర్) చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. రోజూవారీ బోధనతో పాటు సాయంత్రం 6, 7, 8 పిరియడ్స్‌లో లిప్స్, 3ఆర్‌లో భాగంగా అదనపు బోధన చేయాల్సి ఉంది. అయినప్పటికీ గత ఏడాది సరైన ఫలితాలు రాలేదు. ఈ బాధలన్నీ పడేకన్నా డిటెన్షన్ విధానం అమలు చేస్తే విద్యార్థుల్లో స్వీయ అభ్యసన, భయం, భక్తి కలుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కనీస సామర్థ్యాలు లేని విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల నుంచి హైస్కూల్‌కు వస్తున్నారని అక్కడి ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. దీని వల్ల 8, 9 తరగతులు చదివే ఎక్కువ విద్యార్థుల్లో మాతృభాషలో తప్పులు లేకుండా రాయలేకపోతున్నారు. కనీస సామర్థ్యాలు, గణితం, ఆంగ్లం, తెలుగులో విద్యార్థులకు పరిజ్ఞానం లేకపోవడం గమనార్హం.

నాన్ డిటెన్షన్ వల్ల..

ఉత్తీర్ణత శాతం పెరుగుదల. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై అంతగా భారం, బాధ్యతలు ఉండవు. హాజరుశాతంతో ఉత్తీర్ణత. డ్రాప్ అవుట్స్ తగ్గుతాయి. కానీ గుణాత్మక విద్య కొరవడుతుంది. పై తరగతుల ఉపాధ్యాయులపై అదనపు భారం, హైస్కూల్ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల కోసం 3 ఆర్, లిప్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం కష్టతరం. విద్యార్థులపై ఎలాంటి బాధ్యతలు ఉండవు. చదివినా చదవక పోయినా పాఠశాలకు వస్తే పాస్ చేస్తారు.

డిటెన్షన్‌తో ఇలా..

విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను బాధ్యులుగా చేయవచ్చు. గుణాత్మక విద్యాభివృద్ధికి సాధ్యం. విద్యార్థులు స్వయంగా, బాధ్యతగా చదువుకుంటారు. పాస్ లేక ఫెయిల్ విధానం ఒకరకమైన భయాన్ని ఆందోళన కలుగజేస్తుంది. ప్రతిభ కలిగిన విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపుతారు. విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి చూపడానికి అవకాశం కలుగుతుంది.

డిటెన్షన్ అమలు చేయాలి



బి. భీమా, ఉపాధ్యాయుడు

నాన్ డిటెన్షన్ విధానంలో ఉత్తీర్ణతే తప్ప అనుత్తీర్ణత ఉండదు. విద్యార్థులు హాజరు శాతమే ఉత్తీర్ణతకు నిదర్శనం, గుణాత్మక విద్య కోసం వివిధ పద్ధతులు విద్యార్థులపై ప్రయోగాలు చేయాల్సి వస్తోంది. సీసీఈ విధానం ఉన్నప్పటికీ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేవు. దీని కోసం 3 ఆర్, లిప్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతుంది.

సీసీఈతో పాటు డిటెన్షన్ ఉండాలి..



ఎస్. సురేష్, గణిత ఉపాధ్యాయుడు

ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో తప్పని సరిగా డిటెన్షన్ విధానం ఉండాలి. సీసీఈ విధానం అమలు వల్ల విద్యార్థుల్లో స్వీయ నిర్ణయాలు, ఆలోచనలకు అవకాశం ఉంటుంది. హాజరుతో ఉత్తీర్ణత అంటే గుణాత్మక విద్యకు తూట్లు పొడిచినట్లే అవుతుంది.

నాన్ డిటెన్షన్ కావాలి



ఎస్. సరస్వతి, హెడ్‌మాస్టర్

గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ అవుట్స్ లేకుండా చేయాలంటే నాన్ డిటెన్షన్ ఉండాలి. గతంలో ఏడో తరగతి డిటెన్షన్ విధానం, కామన్ పరీక్షలు ఉండటం వల్ల డ్రాప్ అవుట్స్ శాతం పెరిగింది. డిటెన్షన్ విధానం వల్ల విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచినట్లు అవుతుంది. ఉపాధ్యాయుల్లో చిత్తశుద్ధి ఉండాలి. తల్లిదండ్రులకు తమ పిల్లల పట్ల శ్రద్ధ ఉండాలి.

కమ్యూనిస్టులతో పెట్టుకుంటే పతనమే

సీపీఎం ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కొత్తగూడెంటౌన్: ఉద్యమాలు పట్ల నిరంకుశ వైఖరిని విడనాడకుంటే గత ప్రభుత్వాలకు పట్టే గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని,కమ్యూనిస్టులతో పెట్టుకున్నోళ్లు కాలగర్భంలో కలిసిపోయారని' సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య హెచ్చరించారు. సీపీఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సభనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం అనేక ఉద్యమాల వల్ల వచ్చిందనే సోయ లేకుండా తానే అన్ని చేసినట్లు మాట్లాడటం సరైందని కాదన్నారు. ఎన్నికల్లో సీపీఎంలో పొత్తు పెట్టుకుని 18 సీట్లు గెలిచిన సంగతి మరిచిపోయాడని, ప్రజా సమస్యలపై శాంతియుతంగా వినతులు, కార్యక్రమాలు చేయడం మూర్ఖులుగా కమ్యూనిష్టులను చెప్పడందెయ్యాలే వేదాలు వల్లిస్తున్న చందంగా ఉందని విమర్శించారు. కమ్యూనిష్టులతో పెట్టుకున్న టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయని, టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ విధానాలు మార్చుకోకపోతే అధోగతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజె. రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యానారాయణ, జాటోతు కృష్ణ, పట్టణ కార్యదర్శి భూక్యారమేష్, నాయకులు నల్లమల సత్యనారాయణ, జునుమాల నగేష్, తాటిపర్తి అనిల్, పిట్టల రవి, జలాల్, ఎస్. లక్ష్మీ, రాజారావు, చల్లా శకుంతల, సతీష్, మంగీలాల్ పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి : సీపీఎం లక్ష్మీదేవిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రేగళ్ల సెంటర్‌లో కేసీఆర్ దురుసుతనాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కార్యదర్శి జాటోతు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో లెఫ్ట్ పార్టీలు ఉన్నాయా... అది కాలం చెల్లిన పార్టీలని విమర్శించడం కేసీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు.



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

సీఎంకు మతి భ్రమించింది

సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్‌పాషా

కొత్తగూడెంటౌన్ : కమ్యూనిస్టు పార్టీలను 'మదమెక్కిన ఆంబోతులా హేళన చేస్తూ సీఎం కేసీఆర్ మాట్లాడటం సరైంది కాదని, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్‌పాషా హితవు పలికారు. కమ్యూనిస్టు అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం రామవరం సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తొలుత కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన నినాదాలు చేశారు. రాష్ట్రం కోసమంటూ నాడు కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతుగా నిలిచి కమ్యూనిష్టులే రక్షణ వలయంగా ఉండి అతని ప్రాణాలను కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు నాయకులు కంచర్ల జమలయ్య, పెయ్యాల రంగారావు పాల్గొన్నారు.

హలో..సింగరేణి

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్
040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం
08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ
08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్
08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్
08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం
08744-245005
డైరెక్టర్ పీపీ
08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్
08744-245967

లక్ష్యాన్ని సాధించాలి

● సింగరేణి సీఎండీ శ్రీధర్ ● 11 ఏరియాల జీఎంలతో సమీక్ష

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ఈ ఏడాదికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రతీ గని, ఏరియా తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆరు జిల్లాల్లోగల 11 ఏరియాల జనరల్ మేనేజర్లను సీ అండ్ ఎండీ ఎన్. శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం ఆయన ఏరియాల జీఎంలతో సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తితోపాటు బొగ్గు రవాణాకు కూడా ప్రాధాన్యతనిస్తూ నిర్దేశిత లక్ష్యాలు సాధించాలన్నారు. ఏరియాల వారీగా ఒక్కో జీఎంతో ఆయన సమీక్ష నిర్వహించి లక్ష్యాల సాధనకు ఎదురయ్యే ఆటంకాలు, వాటి పరిష్కారాల గురించి డైరెక్టర్లతో అప్పటికప్పుడే చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల విద్యుత్ కర్మాగారాల నుంచి సింగరేణి బొగ్గుకు మంచి డిమాండ్ వచ్చిందని, దీనిని అందుకోవడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం జరగాలని, వినియోగదార్లకు ఒప్పందాల ప్రకారం బొగ్గు అందించడానికి కృషి చేయాలని కోరారు.

హరితహారంలో కోటి మొక్కల లక్ష్యాన్ని అధిగమించాలి

తెలంగాణాకు హరితహార కార్యక్రమంలో కోటి మొక్కలు నాటాలన్న సింగరేణి లక్ష్యాన్ని అనతి కాలంలోనే అధిగమించడానికి అన్ని ఏరియాల్లో ఉన్నత స్థాయిలో మొక్కలు నాటాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఇప్పటి వరకు సుమారు 45లక్షల మొక్కలు నాటే స్థాయిని అధిగమించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కోటి మొక్కల లక్ష్యాన్ని చేరడానికి ఉద్యోగులు, కార్మికులతోపాటు స్థానిక ప్రజల సహకారాన్ని కూడా తీసుకోవాలని ఆయన కోరారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని పరిరక్షించడం కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఏరియా జీఎంలను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎండీ ఎన్. శ్రీధర్‌తోపాటు డైరెక్టర్ (పా) జె. పవిత్రన్ కుమార్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) బి. భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎస్. చంద్రశేఖర్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎస్. శంకర్, ఈడీ (కోల్ మూమెంట్) ఎన్. శ్రీనివాస్, జీఎం (మార్కెటింగ్) బి. కిషన్‌రావు, జీఎం (సీపీపీ) ఆంథోని రాజా, జీఎం (సీఎన్‌సీ) రాజేశ్వర్‌రెడ్డితోపాటు 11 ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

ఈపీ ఆపరేటర్లకు శిక్షణ

● 8 నుంచి ప్రారంభం ● టీబీజీకేఎస్ నేత కనకరాజు



టీబీజీకేఎస్ నేత కనకరాజు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణి సంస్థలో పని చేస్తున్న 376మంది ఈపీ ఆపరేటర్లకు ఈ నెల ఎనిమిదోతేదీన సింగరేణి యాజమాన్యం శిక్షణ నిర్వహించ నున్నట్లు తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం నేత ఆకునూరి కనకరాజు తెలిపారు. వీరందరనికి సంస్థ డ్రైవింగ్, తదితర అంశాలపై ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తుందన్నారు. సీనియర్లు, జూనియర్లకు వేర్వేరుగా, మొత్తం ఆరు విభాగాలుగా కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. గతంలో సింగరేణి వ్యాప్తంగా మూడు ట్రైనింగ్ కేంద్రాలు ఉండగా అదనంగా మరో రెండు ట్రైనింగ్ కేంద్రాలతో మొత్తం ఐదు ట్రైనింగ్ కేంద్రాల్లో ఈ శిక్షణ తరగతులను నిర్వహించనున్నారని తెలిపారు. కొత్తగూడెం ఏరియా పరిధిలో ఇల్లెందు, కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంతాలకు చెందిన ఈపీ ఆపరేటర్లు, కొత్తగూడెం ట్రైనింగ్ కేంద్రంలో, రామగుండం ఏరియా పరిధిలో ఉన్న ఆర్జీ -1, 2, 3 పరిధిలో ఉన్నటువంటి ఈపీ ఆపరేటర్లు రామగుండంలో, బెల్లంపల్లి ఏరియా పరిధిలో ఉన్న ఈపీ ఆపరేటర్లందరు బెల్లంపల్లిలో, శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఉన్న మందమర్రి, శ్రీరాంపూర్‌కు చెందిన ఆపరేటర్లు శ్రీరాంపూర్‌లో, మణుగూరులో ఈపీ ఆపరేటర్లు మణుగూరు కేంద్రంలో శిక్షణ పొందుతారని వివరించారు. ఈ మేరకు సింగరేణి డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్‌కు 376మంది ఈపీ ఆపరేటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరడంతో వెంటనే స్పందించిన డైరెక్టర్ (పా) ఆమోదం తెలిపి ప్రకటించారని ఆకునూరి కనకరాజు'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.



ప్రమాద దృశ్యం

ఆటోను తప్పించబోయి..
మోరీని ఢీకొన్న బస్సు

● నలుగురికి గాయాలు

పాల్వంచ రూరల్: ఆటోను తప్పించబోయిన ఓ బస్సు పెట్రోల్ బంకు సమీపంలోని మోరీని ఢీ కొంది. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. మణుగూరుడిపోనకు చెందిన పల్లెవెలుగు బస్సు కొత్తగూడెం వెళుతుండగా.. పాత పాల్వంచ సమీపంలో ఓ ఆటో ఎదురుగా వచ్చింది. దాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న మోరీని ఢీ కొంది.ఘటనలో మణుగూరుకు చెందిన కీసరి కృష్ణవేణి, ధనుష్, పాత పాల్వంచకు చెందిన ఎస్‌కె గౌస్, టేకులపల్లికి చెందిన బాణోతు కృష్ణకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బస్సు పెట్రోల్‌బంకు ఆవరణలో ఉన్న మోరీని ఒక్కసారిగా ఢీకొని ఆగడంతో ప్రయాణీకులు ముందు ఉన్న రాడ్లకు తగలడంతో తలలకు గాయాలయ్యాయి. ప్రయాణికులంతా భయందోళనతో కిందకు దిగారు. ఈప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మోరి లేకుంటే పెట్రోల్ బంకు లోపలకి దూసుకుపోయి పెను ప్రమాదం సంభవించేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.





క్షతగాత్రులు కృష్ణవేణి, బాలుడు

రేపు ఐఎన్‌టీయూసీ జిల్లా సమావేశం

కేటీపీఎస్(పాల్వంచ): తెలంగాణ విద్యుత్ కార్మికుల యూనియన్ 327 కార్యాలయంలో 5వతేదీన ఐఎన్‌టీయూసీ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎ జలీల్ గురువారం తెలిపారు. ఈనెల ఎనిమిదిన ఢిల్లీలో జరగనున్న కేంద్ర కార్మిక సంఘాల విస్తృతస్థాయి సమావేశం, విద్యుత్ సంస్థల్లో 20వేల మంది కార్మికుల సర్వీసుల క్రమబద్ధీకరణ, విద్యుత్ సంస్థల్లో గుర్తింపు సంఘ ఎన్నికలు, ఐటీసీలో ఐఎన్‌టీయూసీ విజయం, కేంద్ర కార్మిక సంఘాల సభ్యత్వ పరిశీలన తదితర అంశాలపై ఈ కార్యవర్గంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా జిల్లాలోని వివిధ కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ సదస్సుకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్నికలు వాయిదా వేయడం దుర్మార్గం

కేటీపీఎస్(పాల్వంచ): 28సంవత్సరాలు తర్వాత విద్యుత్ సంస్థల్లో నిర్వహిస్తున్న ఎన్నికలు వాయిదా వేయడం దుర్మారమని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుధీర్ ధ్వజమెత్తారు. పాల్వంచలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల విలీన ప్రక్రియ వాయిదా పడకుండా వీలన ప్రక్రియలోనూ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని లేక పోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులను విలీనం చేసుకుంటామని సీఎం కేసీఆర్ తాజాగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.అంజయ్య, వివిరావు, పెద్దపాక సత్యం, కె.రాజేందర్, కె.కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగాలో చైతన్య ప్రతిభ

పాల్వంచ: తెలంగాణ యోగా ప్రచార సమితి ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లోనిర్వహించిన యోగా పోటీల్లో పాల్వంచ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎన్.శ్రీకాంత్, ఎం.మనోజ్, వై. మహేష్ బహుమతులు అందు కున్నారు. గురువారం విద్యార్థులను ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, టీవైపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యోగా గురువు సత్యానారాయణ అభినందించారు. ఆరో తేదీ నుంచి హైదరాబాధ్‌లోని అమీర్‌పేట్‌లో నిర్వహించనున్న మూడో రాష్ట్రస్థాయి యోగా పోటీల జయప్రదం చేయాలని కోరారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

● అయాన్ ఆధ్వర్యంలో సింగరేణి విద్యార్థులనులకు అవగాహన సదస్సు

కొత్తగూడెం క్రైం: మహిళలకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముహమ్మద్ అన్వర్ పేర్కొన్నారు. స్థానిక సింగరేణి మహిళా జూనియర్-డిగ్రీ కళాశాలలో కళాశాలలో వ్యక్తిత్వ వికాసం-ఉపాధి అవకాశాలపై గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మరక్షణకు సంబంధించిన అంశాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. చదువుపై మక్కువతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఆర్మీలో సైతం మహిళలకు అవకాశాలు ఉన్నాయని దేశసేవ చేసేందుకు విద్యార్థినులు ముందుకు రావాలని సూచించారు. ఈ సెమినార్‌లో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శైలజా ఝాన్సీ, ఫిజికల్ డైరెక్టర్ కే. సావిత్రి, కెరియర్ కౌన్సిలింగ్ కో-ఆర్డినేటర్ ఎస్. శ్రీలత అన్వర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

చదువుకు తగినఉద్యోగం మేలు

గ్రామీణ యువకులు తాము చదువుకున్న చదువులకు ఏయే ఉద్యోగాలు ఎంచుకోవాలో పూర్తిగా అవగాహన ఉండటంలేదని ఆయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముహమ్మద్ అన్వర్ పేర్కొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న అన్వర్



అన్వర్‌ను సన్మానించిన దృశ్యం

పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామీణ విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే తలంపుతో ఆయాన్ ఫౌండేషన్ స్థాపించి పోలీస్, ఆర్మీ, బ్యాంకింగ్ రంగాల్లో తర్ఫీదు ఇస్తున్నామన్నారు. విద్యార్థులు తాము చదువుకున్న చదువులకు చేసే ఉద్యోగాలకు సంబంధంలేకుండా ఉండకుండా వారికి సరైన మార్గంలో తర్ఫీదు ఇచ్చి, సరైన మార్గంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న పోటీరంగంలో ఉద్యోగావకాశాలు, దానికి అనుగుణంగా చేసే వ్యాయామంపై సరైన దృక్పథం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆర్మీ చేరాలనుకునే యువకుల కోసం తాను రాసిన సంసిద్ధం అనే పుస్తకంలో పోటీ పరీక్షలకు ఎలా సంసిద్ధం కావాలనే కీలక సమాచారం ఇందులో ఉందన్నారు. తెలంగాణ లోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పుస్తకాన్ని ప్రచురించి ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా సుమారు వేయి మంది గ్రామీణ విద్యార్థులు హాజరైయ్యారు.

కూరగాయల విత్తనాలు పంపిణీ

అశ్వారావుపేట: బౌ అండ్ ఏరో ఆధ్వర్యంలో గురువారం నందిపాడు గ్రామస్థులకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. నాబార్డ్ సహకారంతో కూరగాయల విత్తనాలను గ్రామంలోని రైతులకు ఏఓ నవీన్‌కుమార్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతులు కూరగాయలను పెంచడం ద్వారా ఉపాధిని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సదాశివరావు, దిలీప్ పాల్గొన్నారు.

సంకల్పబలంతో ఏదైనా సాధించొచ్చు

ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అశ్వారావుపేట: సంకల్పబలం ఉంటే మానవులు ఏదైనా సాధించవచ్చని ట్రైకార్ చైర్మన్, ఎమ్మెల్యే తాటి వెంటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం నారంవారిగూడెం ఆయిల్‌ఫెడ్ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ ఉదయ్‌ధీర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తాటి వెంటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులతో కలసి పనిచేసే అదృష్టం ఉదయ్‌ధీర్‌రెడ్డికి లభించిందన్నారు. పామాయిల్ విస్తరణలో ఆయన కృషిని అభినందనీయమని, అందరి మన్నలను పొందారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉదయ్‌ధీర్‌రెడ్డి దంపతులను తాటి వెంకటేశ్వర్లు, పలువురు రైతులు సత్కరించారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ మేనేజర్ హరినాధబాబు, ఎంపీపీ బరెగడ కృష్ణ, ఆత్మకమిటీ చైర్మన్ కేవి సత్యనారాయణ, ఆలపాటి రామచంద్రరావు, శీమకుర్తి వెంకటేశ్వరరావు, మొగళ్లపు చెన్నకేశవరావు, కాసాని వెంకటేశ్వరరావు, బండి పుల్లారావు, పైడి వెంకటేశ్వరరావు, ఆలపాటి రామమోహనరావు, హెచ్‌వో ఉదయ్‌కుమార్, సిబ్బంది శ్రావణ్, యశస్వి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా రాం నరేష్ బాధ్యతలు



రాం నరేష్

ములకలపల్లి: ములకలపల్లి మండల తహసీల్దార్‌గా కొప్పుల రాం నరేష్ పూర్తి బాధ్యతలు చేపట్టారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత నెల ఆరో తేదీన మండల తహసీల్దార్‌గా విధుల్లో చేరిన ఎ. రాజేంద్ర కుమార్ 31తేదీన దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో ఇదే కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న తనను తహసీల్దార్‌గా (ఎఫ్ఏసీ) బాధ్యత జిల్లా కలెక్టర్ అప్పగించినట్టు ఆయన తెలిపారు. రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో సీతరామ ప్రాజెక్ట్ పంపుహౌస్, కాల్వల నిర్మాణాలకు అవసరమైన భూమి సేకరించేందుకు ముమ్మరంగా సర్వే జరుగుతుందన్నారు.

ప్రజలను వంచిస్తున్న సీఎం కేసీఆర్: సీపీఎం

దమ్మపేట: కల్లబొల్లి ఆరోపణలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను వంచిస్తున్నారని సీపీఎం దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా లక్ష్మినారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపార్టీ మండల కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో వాగ్దానాలను చేసి మరిచారన్నారు. సమావేశంలో పిల్లి నాయుడు, మోరంపూడి పుల్లారావు, శ్రీనివాసరావు, కేశవరావు, రావుల శోభన్‌బాబు, భాస్కరావు పాల్గొన్నారు.

రైతుల అంగీకారం లేకుండా సీతారామా?

● సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

ములకలపల్లి: రైతుల అంగీకారం లేకుండా, గ్రామ సభలు పెట్టకుండా, భూసేకరణ పద్ధతులు వివరించకుండా జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగం సీతారామ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించడం సరైంది కాదని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్‌పాషా, డీసీసీబీ డైరెక్టర్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మండె వీరహన్మంతరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ముల కలపల్లి మండలంలోగల కొత్తూరు, వీకే. రామవరం, పూసుగూడెం, మాధారం, సత్యంపేట, రామాంజనేయపురం, కమలాపురానికి చెందిన రైతుల వెయ్యి ఎకరాల పంట భూములు ప్రాజెక్ట్ కాల్వలు, పంపు హౌస్‌లకు తవ్వారని, కలెక్టర్ జూన్ 31తేదీన పంపుహౌస్ వీకే రామవరం భూములను రాజపత్రం ద్వారా నోటిఫికేషన్ వేశారన్నారు. కానీ నేటి వరకు రైతులకు గ్రామ సభలు పెట్టి వివరాలు తెలియపర్చలేదన్నారు. నష్టపరిహారం ఆర్‌ఆర్ ప్యాకేజీ వివరాలు నేటికీ తెలియపర్చకుండా అధికారులు మభ్య పెడుతున్నారని ఆరోపించారు. 2013 చట్ట ప్రకారం ఎకరానికి రూ.15లక్షలు ఇవ్వాలని, భూమికి భూమి ఇవ్వాలని, ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని లేనిపక్షంలో న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తామని వారు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ నాయకులు తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరాటి ప్రసాద్, డి. చిట్టిబాబు, బి. భద్రం, నూనావత్ రమేష్, బి. చిరంజీవి, బోడా చంద్రకళ, అమర్‌సింగ్, సంగం ఆదినారాయణ, గొల్ల పెంటయ్య, సంగు సమ్మయ్య, కల్తీ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకు నిర్మాణం పరిశీలన

దమ్మపేట: మిషన్ భగీరథ పథకంలో నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. మండలంలో వివిధ గ్రామాలకు 23 ట్యాంకులు ఇంట్రా విలేజ్ స్కీమ్‌లో మంజూరయ్యాయి. వీటికి టెండర్ ప్రక్రియ పూర్తయి నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. మందలపల్లిలో నిర్మిస్తున్న 40 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు పనులను అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఈఈ షకీలా బేగం, ఏఈఈ సలీం ఉన్నారు. .

బ్యాంకుల్లో కొనసాగుతున్న తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

చంద్రుగొండ: చంద్రుగొండలోని డీసీసీబీ, ఎస్‌బీఐల్లో ఋణాలు పొందిన రైతులకు సంబంధించిన పహణీలను గురువారం తహసీల్దార్ కనకదుర్గా, సీఐ సంపత్ కుమార్, ఎస్సై ప్రసాద్ తనిఖీ చేశారు. రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న 1డీ రికార్డుల ఆధారంగా బ్యాంకుల్లో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు, ఈ- పహణీలను సరి చూశారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బందిని రైతులకు ఇస్తున్న ఋణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇ-పహణీలపై అనుమానాలుంటే తమకు సమాచారం అందజేయాలని తహసీల్దార్ కోరారు.

కిరాయిలతో అన్నదాతల లబోదిబో

● పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయితీ ● లారీ యజమానులపై వ్యాపారులు, రైతుల ఆగ్రహం

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండలంలో లారీ కిరాయిలు అధికంగా ఉండటంతో రైతులు, వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. బయట నుంచి వచ్చే లారీలకు, స్థానికంగా ఉండే లారీల కిరాయిల్లో భారీగానే తేడా ఉండటంతో తరుచూ కిరాయిల విషయమై స్థానిక లారీ యజమానులు, వ్యాపారుల మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. వేలల్లో కిరాయి తేడా ఉంటుందని రైతులు, వ్యాపారులు పేర్కొంటున్నార. ఇతర ప్రాంత లారీలను కిరాయికు తెచ్చుకుంటే స్థానికంగా ఉన్న యూనియన్‌లు అభ్యంతరం వ్యక్తం చేస్తుండటంతో పాటు ఆ లారీలను కదలనీయకుండా ఆపివేసి ఇబ్బందులకు గురి చేస్తుండటంతో రైతులు, వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్‌లో రాజీ..!

ఇందులో భాగంగా గురువారం అశ్వారావుపేట, ఊట్లపల్లి, కేశప్పగూడెం, జమ్మిగూడెం, నారంవారిగూడెం, అచుతాపురం, గంగారం, వాగొడ్డుగూడెం తదితర ప్రాంతాలకు చెందిన రైతులు కిరాయిల విషయమై స్థానిక లారీ యజమానుల ప్రవర్తనపై పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఇతర ప్రాంతాల్లోని లారీలకు గిట్టుబాటు అయిన కిరాయి వీరికెందుకు గిట్టు బాటు కాదు అంటూ ఫిర్యాదు చేశారు. తక్కువ కిరాయికి వచ్చిన లారీలను తెచ్చుకుంటే అడ్డుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. పోలీసుల హెచ్చరికలతో దిగివచ్చిన లారీ యజమానులు రైతులతో చర్చలు జరిపారు. స్థానికంగా ఉన్న లారీ కిరాయి నచ్చకపోతే ఇష్టమైన లారీని తెచ్చుకోవచ్చని లారీ యజమానులు తెలిపారు. అయితే లారీ యూనియన్‌కు రూ.500లు చెల్లించడం ద్వారా ఏ లారీనైనా రైతులు, వ్యాపారులు కిరాయికి పెట్టుకోవచ్చనే అంగికారంతో ఇరు వర్గాల మధ్య స్టేషన్‌లో రాజీ కుదిరినట్టు సమాచారం.

రాష్ట్రంలో ప్రజా పాలన సాగడం లేదు

● టీజేఏసీ జిల్లా చైర్మన్ రామనాథం

ములకలపల్లి: ఉద్యమించి సాధించుకున్న తెలంగాణలో ప్రజల కోరిక మేరకు పాలన సాగడం లేదని జిల్లా టీజేఏసీ చైర్మన్ మల్లెల రామనాథం ఆరోపించారు. ములకలపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో చెప్పిన మాటలకు పొంతనే లేదన్నారు. పాత పద్ధతులనే అనుసరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేస్తున్నారని రామనాథం ఆరోపించారు. ప్రొఫెసర్ కోదండరాం చూపిన బాటలో పయనిద్దామని, ప్రజల పక్షాన పనిచేస్తున్న టీజేఏసీలో భాగస్వాములమై ప్రజల ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా టీజేఏసీ కో-చైర్మన్ షేక్ నబీసాహెబ్, రవి నాయక్, దేవదానం, ఆంజనేయులు, బాబురావు పాల్గొన్నారు.

టీకాలపై విద్యార్థులకు పోటీ పరీక్ష



పరీక్షను పరిశీలిస్తున్న అధికారులు

దమ్మపేట: ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ పథకం ద్వారా అందించే వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంపై ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను గురువారం నిర్వహించారు. దమ్మపేట వైద్యాధికారి డా.నాగు ఈ పోటీలను పరిశీలించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. డా.నాగు మాట్లాడుతూ.. వ్యాధి నిరోధక టీకాలపై విద్యార్థులను చైతన్యపర్చేందుకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల విజేతలకు ఐసీఐసీఐ బ్యాంకు నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

'సమృద్ధిగా పౌష్టికాహారం అందించాలి'

అశ్వారావుపేట టౌన్: తల్లి బిడ్డలకు పౌష్టికాహారాన్ని సమృద్ధిగా అందజేయాలని సీడీపీవో అన్నపూర్ణ అంగన్‌వాడీ వర్కర్లకు సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని పొందుతున్న వారి వివరాలను సెంటర్‌లల్లో బొర్డులు ప్రదర్శించాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో శివకుమారి ఐసీడీఎస్ సెంటర్ల కోసం వితరణగా ఇచ్చిన 100 ప్లేట్లు, గ్లాసులను ఎంపీడీవో శ్రీలలిత సీడీపీవో అన్నపూర్ణకు అందజేశారు. కార్యక్రమంలో పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సత్యవతి, సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల విశిష్టతపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అంగన్‌వాడి టీచర్లు ఓడ్డుగూడెం, అన్నదైవంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల అందజేత

అశ్వారావుపేట టౌన్: పట్టణంలోని ఏఎస్ఆర్, నందమూరి నగర్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు స్థానిక శ్రీ తులసి పేపరుబోర్డు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుస్తకాలు, పెన్నులు, బ్యాగులను సంస్థ ప్రతినిధి బాబూరావు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ హెచ్ఎం శంకర్, ప్రభాకరాచార్యులు, హెచ్ఎంలు డివి లక్ష్మినారాయణమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్: అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం రోడ్, వినాయకపురంలోని సాయిబాబా ఆలయాల్లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం కావటంతో అధిక ఆలయాలకు తరలివచ్చారు. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a 2) e 3) e 4) d 5) e 6) a 7) a 8) a 9) d 10) d 11) b 12) e 13) b 14) b 15) e 16) a 17) a 18) b 19) a 20) a 21) e 22) a 23) b 24) a 25) b 26) b 27) b 28) a

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. **ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?**
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. **పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?**
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. **బ్రైన్ ద్రావణం అంటే ....**
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం
4. **దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?**
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. **టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?**
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. **పాస్‌జీన్ రసాయన నామం?**
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. **తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?**
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. **ఆకుపచ్చ రంగు గల వాయువు?**
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. **ఎముకల్లో ఉండేది?**
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. **పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?**
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. **పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?**
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. **ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?**
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. **గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?**
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. **నైట్రోజన్ ఘనీభవన స్థానం?**
ఎ) $-210.5^{\circ}C$ బి) $-33^{\circ}C$
సి) $0^{\circ}C$ డి) $-330^{\circ}C$
15. **జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?**
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. **సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?**
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2
17. **పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?**
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. **ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?**
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. **సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?**
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
20. **జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?**
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O
21. **ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?**
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు
22. **నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?**
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3
23. **కాస్టిక్ సోడా అంటే?**
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్
24. **లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?**
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్
25. **కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?**
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం
26. **కింది వాటిలో వాయువు కానిది?**
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2
27. **ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?**
ఎ) భాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం
28. **ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?**
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు
29. **దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?**
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%
30. **పొటాషియం లాటిన్ పేరు?**
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం
31. **రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?**
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్
32. **అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?**
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) ఏదీకాదు
33. **ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?**
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం
34. **కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?**
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్
35. **సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?**
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం
36. **మరకతం సాధారణ రంగు?**
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు
37. **రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?**
ఎ) a - కిరణాలు బి) b - కిరణాలు
సి) g- కిరణాలు డి) X - కిరణాలు
38. **తెల్ల స్పిరిట్ రసాయన నామం?**
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్
39. **భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?**
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. **చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?**
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం
41. **మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?**
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్
42. **జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?**
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ
43. **అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?**
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్
44. **కింది వాటిలో సులభంగా లభించని లోహం?**
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రానియం డి) పాదరసం
45. **సున్నపు నీరు రసాయనిక పేరు?**
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్
46. **వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?**
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం
47. **పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?**
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు
48. **ఎల్పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?**
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్
49. **కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?**
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 106

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్జ్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

భద్రాద్రి మకుటంలో
మరో అరుదైన రికార్డు

- రాష్ట్రంలో మరోసారి ఏరియా వైద్యశాల ఫస్ట్
- జూలై నెలలో 455 ప్రసవాలు
- తన రికార్డును తనే అధిగమించిన భద్రాద్రి వైద్యశాల


కోటిరెడ్డి

భద్రాచలం: రాష్ట్ర, జాతీయస్థాయిలో పలు మార్లు మెరుగైన వైద్య సేవలందించి ప్రశంసలు, అవార్డులు, రివార్డులు పొందిన భద్రాచలం ఏరియా వైద్యశాల మకుటంలో మరో అరుదైన రికార్డు చేరింది. జూలై నెలలో రాష్ట్రస్థాయిలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల అధిక ప్రసవాలు నిర్వహించడంలో ప్రథమస్థానంలో నిలి చింది. నెలకు 91ప్రసవాలను నిర్వహించాలనే లక్ష్యం ఉండగా భద్రాద్రి ఆసుపత్రి వైద్యులు 455 ప్రసవాలను చేశారు. ఇందులో సాధారణ ప్రస వాలు 234, సిజేరియన్‌లు 221 ఉన్నాయి. గత ఏడాది జూలై నెలలో 300 ప్రసవాలు నిర్వహిం చగా.. 2015లో జూలై నెలలో 248ప్రసవాలు భద్రాచలం వైద్యశాలలో జరిగాయి. 2015 అక్టోబర్‌లో 431 ప్రసవాలను చేసి భద్రాచలం వైద్యశాల అధికారులు రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవగా.. 2016 అక్టోబర్‌లో 439ప్రసవాలు చేసి భద్రాద్రి వైద్యాధికారులే రికార్డు సృష్టించారు. తాజాగా మూడోసారి భద్రాద్రి వైద్యశాల 455 ప్రసవాలను నిర్వహించడం విశేషం.

2012-13నుంచి భద్రాచలం వైద్యశాలలో ప్రసవాలు ఇలా...

భద్రాచలం ఏరియా వైద్యశాలలో 2012-13లో 2,528 ప్రసవాలు జరిగాయి. అలాగే 2013-14లో 3,279, 2014-15లో 3,379, 2015-16లో 4,149, 2016-17లో 4,331 ప్రసవాలు నిర్వహించారు. కాగా 2017-18 ఆర్థిక సంవత్సరంలో జూలై నెలవరకు 1,640ప్రసవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా భద్రాచలం ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తమ వైద్యులు, సిబ్బంది సమష్టి కృషితోనే ఈ ఘనతను సాధించినట్టు తెలిపారు. గత వార్షిక సంవత్సరంలో 4,331 ప్రసవాలు చేసి తమ వైద్య శాల రాష్ట్రస్థాయిలోనే ప్రథమంగా నిలిచిందని ఈ ఆర్థిక సంవత్సరంలో సైతం మరోసారి ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నామని వెల్లడిం చారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సౌభాగ్యలక్ష్మి.. వరలక్ష్మీ

- నేడు వరలక్ష్మీ వ్రతం
- పూజలకు భక్తుల ఏర్పాట్లు

ఖమ్మం సాంస్కృతికం: సౌభాగ్యం కలకాలం వర్థిల్లాలనే కోరికతో మహిళలు నిర్వహించే వ్రతం వరలక్ష్మీ వ్రతం. శ్రావణమాసంలో ఈ వ్రతం నిర్వహించడం సంప్రదాయం. ఈ నెలలో అమ్మ వారికి శ్రావణపూజలు చేస్తే తమ సౌభాగ్యం కలకాలం నిలుస్తుందని మహిళల నమ్మకం. దోష శుద్ధికోసం శుద్ధలక్ష్మిని, మోక్షం కోసం మోక్షలక్ష్మిని, జయం కోసం జయలక్ష్మిని, విద్యాప్రాప్తి కోసం సరస్వతీదేవిని, సిరిసంపద, సుఖసంతోషాలకోసం వరలక్ష్మిని పూజిస్తారు.

శ్రావణ పౌర్ణమికి ముందు..

శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఆ రోజు చేయడం కుదరని పక్షంలో శ్రావణమాసంలోని మిగిలిన శుక్రవారాల్లో కూడా చేస్తారు. ఈ వ్రతానికి సంబంధించిన వివరాలు భవిషోత్తర పురాణంలో కన్పిస్తాయి. సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీ దేవికి ఈ వ్రతాన్ని ఉపదేశించాడని పురాణోక్తి.

సౌభాగ్య ప్రదాయిని..

స్త్రీలకు ఐదోతనాన్ని ప్రసాదిస్తూ ఆ ఇంట పుత్ర పౌత్రాది సంపదలను కలిగించడమే వరలక్ష్మీ వ్రత లక్ష్యమని శివుడు పార్వతీదేవికి వివరించాడట. ప్రత్యేకించి వరాలను ఇచ్చే దేవత కనుక ఈ వ్రతంలో లక్ష్మీమాతకు వరలక్ష్మీ అన్న పేరొచ్చింది. వ్రతం నాటి రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి అభ్యంగన స్నానమాచరించాలి. ఆ తర్వాత ఉన్నంతలో మంచి వస్త్రాలను ధరిం చాలి. ఇంట్లో పూజ కోసం నిర్ణయించిన స్థలాన్ని శుభ్రపరిచి వ్రత పీటను అమర్చాలి. బియ్యం పోసి కలశం పెట్టాలి. ఆ కలశం మీద కొబ్బరి కాయ ఉంచుతారు. అన్ని పూజల్లాగే షడో పచారాలు ఉంటాయి. ఈ వ్రతంలో తోర గ్రంథి పూజలు ముఖ్యమైనవి. తొమ్మిది పోగులతో ఉన్న తోరణాన్ని తొమ్మిది మడులు గ్రంథుల్లో వేసి, ఒక్కొక్క గ్రంథిలో ఒక్క పుష్పాన్ని ఉంచి మడి వేయాలి. అలా సిద్ధం చేసిన తోరణం వరలక్ష్మీ అమ్మవారికి ప్రతిరూపం కూడా.

వ్రత కథా విశేషం..

ఈ వ్రతంలో దైవభక్తితోపాటు ఒక సామాజిక అంశం కూడా ప్రస్ఫుటం అవుతుంది. పూర్వం మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఉండేది. చారుమతి అనే ఉత్తమ ఇల్లాలు నివసిస్తుండేది. భర్త, అత్తమామలను భక్తితో చూసేది. ఆమె కుటుంబం పేదరికంతో బాధపడు తుండేది. మంచి మార్గంలో నడుచుకునే స్త్రీలంటే లక్ష్మీదేవికి ఎంతో ఇష్టం. అలాంటి వారిని కష్టాల నుంచి గట్టెక్కిస్తూ ఉంటుంది. చారుమతి మంచితనాన్ని గమనించిన వరలక్ష్మీదేవి అనుగ్రహించాలనుకుంది. ఓ రోజు రాత్రి కలలో కన్పించి శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంనాడు వరలక్ష్మీ వ్రతం చేయమని చెప్పిందట. కలలో అమ్మవారు చెప్పిన విధంగా వ్రతానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని చుట్టుపక్కల ముత్తైదువలను పిలిచి వరలక్ష్మీ వ్రతాన్ని జరిపించిందట. వ్రతం ముగిసిన తర్వాత అమ్మవారికి ప్రదక్షిణలు చేయగా ఒక్కొక్క ప్రదక్షణ చేస్తున్నప్పుడు ఆ స్త్రీల శరీరాలకు ఒక్కో బంగారం ఆభరణం వచ్చి చేరిందట. ఈ విధంగా వ్రతం ప్రాచుర్యం పొందింది. నేడు వరలక్ష్మీదేవి వ్రతం జరుపుకొనేందుకు మహిళలు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజలు, వ్రతాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు.



రామాలయంలో పవిత్రాదివాసం

నేడు రామయ్యకు స్నపనం, పవిత్రారోపణం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రాత్సోవాల్లో భాగంగా గురువారం పవిత్రాదివాసం కార్యక్రమాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్రాలకు అదివాసం చేసి శ్రీ సీతారామచంద్రస్వామిని అందులోకి ఆవాహన గావించి పవిత్రాదివాసం నిర్వహించారు. అంతకుముందు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠ, చతుస్థానార్చానం, బింబం, కుంభం, మండలం తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సాయంత్రం అనంతరం యాగశాలకు పవిత్రాలను తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించగా ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక స్నపనం నిర్వహించి ఆలయంలో ఉండే ధృవమూర్తుల నుంచి ప్రతి దేవతామూర్తికి, ఆలయశిఖరాలకు పవిత్రాలను ధరింపజేస్తారు. కాగా గురువారం నుంచి నిత్యకల్యాణాలను నిలిపివేశారు. కార్యక్రమాల్లో ఉప ప్రధాన అర్చకులు అమరవాది విజయ గోపాలకృష్ణ మాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది మధుసూదనాచార్యులు, అర్చకులు కందాళ్ల శ్రవణకుమారాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.


పవిత్రాదివాసం నిర్వహిస్తున్న దృశ్యం, హోమం నిర్వహిస్తున్న దృశ్యం

జమలాపురంలో అష్టోత్తర కలశాభిషేకం


అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు శ్రావణశుద్ధ ఏకాదశి గురువారం పురస్కరిం చుకొని ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాల్లో దేవతాముర్తులకు చక్ర స్నానం నిర్వహించారు. ఆలయ వేద పండితుడు బ్రహ్మశ్రీ కురవి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ కలశపు తీర్థం బిందెలతో విగ్రహాలను శుద్ధి చేశారు. అనంతరం పలు పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణముర్తి దంపతులు చైర్మన్ ఉప్పల శివరాం ప్రసాద్ పాలక వర్గ సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


రైతు ఇమామ్ తయారు చేసిన డ్రమ్‌సీడర్

డ్రమ్ సీడర్ల తయారీలో దిట్ట

● నైపుణ్యం చూపుతున్న నేలకొండపల్లి రైతు ఇమామ్ ● ఇతర రాష్ట్రాల రైతులకూ అమ్మకం ● జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న ఆదర్శ రైతు

నేలకొండపల్లి: సంప్రదాయ పద్ధతుల్లో వరిసాగు చేయటంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులు, నారుమళ్లు పోసుకోవటంలో జాప్యం, కూలీల కొరత తీవ్రంగా ఉండటం, పెట్టుబడులు భారీగా పెరిగిపోవటంతో వరి సాగులో అన్నదాతలు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో.. ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన యువరైతు షేక్.ఇమామ్ బోరు బావుల్లో ఉపయోగించే కేసింగ్ పైపు సహాయంతో అధునాతనమైన డ్రమ్‌సీడర్, పవర్‌వీడర్లను తయారుచేసి, వరి సాగులో నూతనాధ్యాయానికి తెర తీశాడు. తాను తయారు చేసిన డ్రమ్‌సీడర్లకు మంచి గిరాకీ ఉండటంతో.. వాటిని తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన రైతులకూ అమ్ముతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చదివింది ఏడో తరగతే..!

ఇమామ్ పెద్దపెద్ద డిగ్రీలు చదవలేదు. కేవలం 7వ తరగతి వరకే చదువుకున్నాడు. వ్యవసాయ శాఖ ఇచ్చిన డ్రమ్‌సీడర్ పూర్తిస్థాయిలో పనికిరాకపోవటంతో, దాన్ని ఆధునికీకరించి పెద్ద పెద్ద శాస్త్రవేత్తలతోనే 'ఔరా' అనిపిస్తున్నాడు. ఇమామ్‌కు సొంతంగా కేవలం 1.20 కుంటల భూమి మాత్రమే ఉంది. దీంతో.. 10 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. వ్యవసాయంపై మక్కువతో వరి సాగులో ప్రయోగాలు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఒక డ్రమ్‌సీడర్‌ను తెచ్చింది. దీనితో పొలంలో కలుపు తీయటం కష్టంగా ఉంది. వ్యవసాయ శాఖ ఇచ్చిన డ్రమ్‌సీడర్‌కు గ్యాప్ కేవలం 20 సెం.మీ.మాత్రమే ఉండటంతో పొలంలో కోనోవీడర్ తిరగటం సాధ్యపడలేదు. దీంతో డ్రమ్‌సీడర్‌కు మార్పులు చేయాలన్న ఆలోచనతో తొలుత 25 సెం.మీ.పెట్టి డ్రమ్‌సీడర్‌ను తయారుచేశాడు. అది కూడా సంతృప్తిని ఇవ్వక పోవటంతో బోరు బావుల్లో కేసింగ్‌కు ఉపయోగించే పైపుతో 30 సెం.మీ.గ్యాప్‌తో మరో డ్రమ్‌సీడర్‌ను తయారు చేసి ఉపయోగించాడు. అంతేగాకుండా.. పవర్‌వీడర్‌ను సైతం తయారు చేసి కలుపుకు ఉపయోగించటంతో మంచి ఫలితాలు వచ్చాయి. ఇమామ్ తయారు చేసిన డ్రమ్‌సీడర్, పవర్‌వీడర్లతో చేస్తున్న వ్యవసాయక్షేత్రాన్ని వ్యవసాయ శాఖాధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఇమామ్ తయారుచేసిన డ్రమ్‌సీడర్లకు మంచి ప్రచారం కల్పించారు. దీంతో రైతులు కూడా ఇమామ్ తయారుచేసిన డ్రమ్‌సీడర్ వైపు మొగ్గటంతో మంచి గుర్తింపు వచ్చింది.

అవార్డులు..

శ్రీ వరి సాగులో 2009లో అప్పటి కేంద్ర మంత్రి రేణుకాచౌదరి చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును ఇమామ్ అందుకున్నాడు. దేశ వ్యాప్తంగా 2015 సెప్టెంబర్‌లో ఐసీఏఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్స్‌తో ఏర్పాటు చేసిన సదస్సులో కేంద్ర మంత్రి దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు.

డ్రమ్‌సీడర్లతో ఉపయోగాలు..

- నారు మడి ఏర్పాటు అవసరం లేదు. దీంతో సమయం కలిసి వస్తుంది.
- పెద్ద సంఖ్యలో కూలీల అవసరం ఉండదు.
- విత్తనాలు ఎకరాకు 10 కేజీలు సరిపోతాయి. మామూలుగానైతే ఎకరాకు దాదాపు 30 కేజీలపడతాయి.
- పవర్‌వీడర్ వాడటం వల్ల కలుపు ఖర్చు దాదాపు రూ.వెయ్యి వరకు తగ్గుతుంది.
- సాలుకు, సాలుకు మధ్య 30 సెం.మీ నిడివి ఉండటం వల్లమొక్కలకు గాలి, వెలుతురు బాగా అందటంతో వేరు వ్యవస్థ బాగుండి చీడపీడలు తగ్గుతాయి.
- నాటు వేసిన పొలం కంటే డ్రమ్‌సీడర్‌తో వేసిన పొలం దాదాపు 13రోజులు ముందుగా కోతకు వస్తుంది.
- దోమల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చు.

మరమ్మతులూ తేలికే..

అవసరమైతే డ్రమ్‌సీడర్ చక్రాలను రెండు సంవత్సరాల కొక్కసారి మార్చుకోవాల్సి ఉంటుంది. చక్రాల బేరింగులు దెబ్బతినడం తప్ప, పెద్ద మరమ్మతులు ఏమీ ఉండవు. అసలు మరమ్మత్తుల అవసరం ఉండదంటాడు ఇమామ్.

దాదాపు 100 వరకు అమ్మాను..

ఇమామ్, డ్రమ్‌సీడర్ రూపకర్త



డ్రమ్‌సీడర్ బాగా పని చేయటం, వ్యవసాయాధికారులు విస్తృత ప్రచారం కల్పించటంతో రైతులు తమకు కూడా కావాలని అడుగుతున్నారు. దీంతో.. డ్రమ్‌సీడర్ల తయారీని చేపట్టా. ఒక డ్రమ్‌సీడర్ తయారు చేయటానికి దాదాపు రూ.8వేల వరకు ఖర్చు వస్తుంది. ఐదు రోజుల వరకు సమయం పడుతుంది. ఇప్పటి వరకు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రైతులకు కూడా డ్రమ్‌సీడర్లు చేసిచ్చాను.

కేటీపీఎస్ ఐదో దశలో పచ్చందాలు


● ఆకుపచ్చ సౌందర్యం


కేటీపీఎస్ ఐదోదశలో పచ్చదనాన్ని పంచుతున్న దృశ్యం

చూపరులను ఆకట్టుకుంటున్న పరిసర ప్రాంతాలు

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ వేలాదిమంది కార్మిక కుటుంబాలకు జీవనాధారంగా మారిన పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ ఐదో దశ పచ్చందాలకు వేదికగా మారింది. కర్మాగారం ఆవరణలో అడుగుపెడితే చాలు మనస్సుకు హాయినిస్తుంది. కర్మాగారంలోని పరిపాలనా విభాగానికివెళ్లే ప్రధాన రహదారికి మధ్యలో డివైడర్‌పై మొక్కలు నాటడంతోపాటు ఇరువైపులా ఉన్న చెట్లు అందాన్ని పంచుతున్నాయి. కర్మాగార నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన పైలాన్ ప్రదేశంలో రంగురంగుల పూలమొక్కలను ఏర్పాటు చేశారు. ఇంజనీర్ పితామహుడుగా గుర్తింపు పొందిన విశ్వేశ్వరయ్య విగ్రహం ప్రదేశంలో చెట్లు ఔరా.. అనిపిస్తున్నాయి. కూలింగ్ టవర్ సమీపంలో అడవిని తలపించేలా చెట్లు కనిపిస్తున్నాయి. ఇక్కడ గ్రీనరీ కోసం చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.






కూలింగ్ టవర్ సమీపంలో పచ్చని చెట్లు


నాగార్జున సాగర్ ఆనకట్ట

● ఆధునిక దేవాలయం

- అన్నదాత ఆత్మబంధువు నాగార్జున సాగర్
- మనిషి చేతులు మలిచిన మహాద్భుతం
- ఖమ్మం జిల్లా దశను మార్చిన ఎన్నెస్పీ జలాలు
- సాగర్‌నీరు విడుదలై నేటికి 50ఏళ్లు

ఆనంద సాగరం..

22 లక్షల ఎకరాలకు సాగునీరు..! లక్షలాది గ్రామాలకు తాగునీరు..!! వేలాదిమంది అన్నదాతలకు ఆదెరువు..! లక్షలాది మంది కూలీలకు బతుకుదెరువు..!! ఇదీ.. రైతు ఆత్మబంధువు, ఆధునిక దేవాలయమైన నాగార్జున సా గర్ ఘనత. మాటల్లో చెప్పలేని విధంగా మనకు సహకరి స్తూ.. బీడు భూములకు పచ్చని జీవం పోసి, ఆ పచ్చదనా న్నిరైతుల బతుకుల్లో శాశ్వతం చేసిన సాగర్ ప్రారంభమై నేటికి యాభైఏళ్లు..! ఈ సందర్భంగా ఆ మహా జలాశయం గురించి ఓ కథనం...

- ఖమ్మం కలెక్టరేట్

50 ఏళ్ల ప్రస్థానం..

తెలుగు ప్రజల అన్నపూర్ణ... భారతదేశ భాండాగారం.. అన్నదాతల ఆత్మబంధువు.. ఇలా పలు పేర్లతో పిలుచుకునే నాగార్జున సాగర్.. లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. కుడి, ఎడమ కాల్వల ద్వారా ఒకటీరెండు కాదు.. ఏకంగా 22 లక్షల ఎకరాలకు సాగునీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందిస్తూ.. బహుళార్థక సాధక ప్రాజెక్టుగా అలరారుతోంది. ఎడమ కాల్వ పరిధిలో ఉన్న ఖమ్మం, నల్గొండ, కృష్ణా జిల్లాల్లో సుమారు 11 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. శుక్రవారం నాటికి ఈ ప్రాజెక్టు ప్రారంభమై సరిగ్గా 50ఏళ్లు కావస్తోంది. గలగల పారే కృష్ణవేణి నదీప్రవాహాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తలంపుతో 1955 డిసెంబర్ 10న అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. నందికొండ లోయ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని పాలించిన ఆచార్య నాగార్జునుని పేరును ఈ ప్రాజెక్టుకు పెట్టారు.

మానవ నిర్మితాల్లో మహాద్భుతం..

సాగర్ పనులు 1956 నుంచి ముమ్మరంగా నిర్వహించారు. 1968 నాటికి ప్రాజెక్టు పనులు పూర్తిచేశారు. 1964 నాటికి రేడియల్ క్రస్టుగేట్ల పనులను పూర్తిచేయగా.. 1967 ఆగస్టు 4న కుడి ఎడమ కాలువలకు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. 22లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది గ్రామాలకు తాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టు జల విద్యుత్ తెలుగు రాష్ట్రాలకు వెలుగులు ప్రసాదిస్తోంది. సాగర్ జలాశయం నీటితో కుడికాల్వ కింద గుంటూరు ప్రకాశం జిల్లాలో 11లక్షల ఎకరాలు, ఎడమ కాలువ కింద నల్గొండ ఖమ్మం, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలో 11లక్షల ఎకరాల్లోసాగు, తాగునీటిని అందిస్తూ బహుళార్థక ప్రాజెక్టుగా విరాజిల్లుతోంది. ఈ మహాద్భుత కట్టడం నిర్మించేందుకు 45వేల మంది 12ఏళ్లపాటు శ్రమించారు.



నాడన్నీ బంజర భూములే..!


నాగార్జున సాగర్ జలాలు రావడానికి ముందు జిల్లా స్వరూపమే వేరు. పంటపొలాలన్నీ వర్షాధార పంటలు మాత్రమే పండేవి. ఆనాడు జొన్న, సజ్జ, నువ్వులు, కొర్రలతో పాటు కంది లాంటి ఆరుతడి పంటలను మాత్రమే పండించే వారు. ప్రకృతి కరుణిస్తే పంటలు లేకుంటే కరువు కాటకాలు.. భూములన్నీ మరుభూములుగా వదిలిపెట్టాల్సి వచ్చేది. ఆర్థిక పరిస్థితి దైన్యంగా మారింది. పనులు లేక వ్యవసాయాధారిత కూలీలు దూరప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి దైన్యపరిస్థితుల్లో ఉన్న రైతాంగానికి నాగార్జున సాగర్ జలాలు... ఊపిరిని పోశాయి. అప్ప టి వరకు నీళ్లలేక సాగునీరు రాక.. పడావుపడిన భూములకు ప్రాణం పోసినట్లైంది.

సాగర్ నీటితో జలసిరి..

జిల్లాలో నాగార్జున సాగర్ డ్యాం నుంచి ఖమ్మం జిల్లా వరకు (మున్నేరు వరకు) 180 కిలోమీటర్ల ప్రధాన ఎడమ కాలువ ఉంది. మున్నేరు ఆక్విడెక్టు నుంచి కృష్ణాజిల్లా నూజివీడు వరకు 117 కిలోమీటర్ల మేర ఈ కాలువను నిర్మించారు. 1967 నుంచి కాలువల నిర్మాణం కొనసాగినా.. 1980 వరకు పూర్తి స్థాయిలో నిర్మితమయ్యాయి. జిల్లాకు 1983 నుంచి సాగర్ నీళ్లు విడుదలయ్యాయి. సాగర్ జలాల రాకతో జలసిరి సంతరించుకుంది. జిల్లాలో 17 మండలాల్లో 3లక్షల హెక్టార్ల సాగుభూమికి నీళ్లందాయి. ఫలితంగా జిల్లాలో వ్యవసాయరంగానికి ఊతం వచ్చింది. నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ, ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్, కొణిజర్ల, వైరా, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని మండలాలకు సాగర్‌జలాలతో సాగు భాగ్యం లభించింది. సుమారు 132 టీఎంసీల నీటిని ఖమ్మం, నల్గొండ, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలు వినియోగించేందుకు ఈ కాలువను డిజైన్ చేయగా.. జిల్లాలో సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని భూములన్నీ సస్యశామలం అయ్యాయి. అప్పటి వరకు జొన్న, సజ్జలు వంటి పం టలకే అవకాశం ఉన్న చేలన్నీ 'వరి' పంటకు అవకాశం లభించింది. జిల్లాలో వరిధాన్యం పండించే స్థాయికి ఎదగడంతో దానికి అనుగుణంగా అన్ని రంగాలూ అభివృద్ధి చెందాయి. వరితో పాటు రైతులు క్రమేణా వాణిజ్యపంటలైన పత్తి, మిర్చి, చెరకు, అపరాలు, పొద్దుతిరుగుడు లాంటి పంటల సాగుపై దృష్టిసారించారు. ఆ పంటల సాగు రైతులకు మ రింత మనోధైర్యాన్ని కల్పించింది. జిల్లాలో వ్యవసాయరంగం మరింత బలపడింది. రైతులు కూడా సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా పరిపుష్టిని సాధించారు. రైతుల కుటుంబాల్లో ఆర్థిక చైతన్యం వెల్లివిరియడంతో తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్‌ను అందించగలిగారు. దీంతో జిల్లా అనేక రంగాల పరిశ్రమలు, వ్యవసాయరంగ పరిశ్రమలకు ఆలవాలంగా మారింది. మత్స్యశాఖ, పశుగణాభివృద్ధి, ఉద్యానపంటలు, మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడ్డాయి. ప్రస్తుతం సాగర్ ఆయకట్టుకింద జిల్లాలో 0.202 మిలియన్ హెక్టార్ల ఉత్పత్తులను అందిస్తున్నట్లు గణాంకాలున్నాయి. ఇలా నాలుగు దశాబ్దాలు గా ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలిచింది. ప్రస్తుతం పత్తి, మిర్చి పంటల ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చింది.

దశాబ్దంన్నర కాలంలో ఆరుసార్లు..!

దశాబ్దన్నర కాలం నుంచి పరిశీలిస్తే ఇప్పటి వరకు తొమ్మిది సాగరు కరువు వచ్చింది. 2002, 2003, 2004, 2012, 2014, 2015 సంవత్సరాల్లో నాగార్జున సాగర్ పరిధిలో కరువు వచ్చింది. సాగునీరు విడుదల చేయలేని స్థితిలో కేవలం తాగునీటిని శ్రీశైలం నుంచి తీసుకుని విడుదల చేయాల్సి వచ్చింది. వరసగా కరువు పరిస్థితులు అధికంగా వస్తుండడంతో రైతులు సాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చింది. 2005లో ఉచిత విద్యుత్ పథకం తర్వాత రైతులు సాగర్ ఆయకట్టు కింద స్థిరీకరించినా.. తరచూ కరువు పరిస్థితులను ఎదుర్కొవాల్సి వచ్చింది. అత్యంత దారుణమైన కరువు పరిస్థితులు 2002, 2003, 2004, 2015 సంవత్సరాల్లో కన్పించింది. ఏదిఏమైనా.. అన్నదాతలపాలిటి కల్పతరువు నాగార్జున సాగర్. కలకాలం ఇలాగే రైతుకూలీల మోములో చిరునవ్వులు చిందించాలని, తద్వారా తెలుగు రాష్ట్రాలను సుభిక్షం చేయాలని ఆశిద్దాం...


సాగర్ కాలువ (ఫైల్)

ఆనకట్ట ప్రత్యేకతలు ఇవీ...

- నాగార్జున సాగర్ ఆనకట్ట స్థూల సామర్థ్యం 408.24 టీఎంసీలు
- జీవ సామర్థ్యం 202.24 టీఎంసీలు
- జలాశయం పూర్తినిల్వస్థాయి 590 అడుగులు
- జలాశయం కనిష్ట నిల్వస్థాయి 510 అడుగులు
- ఎడమ కాలువ విస్తీర్ణం 295 కి.మీ
- కుడి కాలువ విస్తీర్ణం 203 కి.మీ
- ఆనకట్ట అడుగుభాగం 287.9అడుగుల నుంచి 327 అడుగుల వెడల్పు ఉంది.
- 4,756 అడుగుల మ్యాసనరీ డ్యాంను 79 బ్లాకులుగా నిర్మించారు. ఈ నిడివిలో ఎడమవైపు నాన్ ఓవర్‌ఫ్లో సెక్షన్ 1394 అడుగులు, కుడివైపున 1812 అడుగులు. రెండువైపులా ఉన్న మొత్తం నాన్ ఓవర్‌ఫ్లో సెక్షన్ల మధ్య 24వ బ్లాకు నుంచి 50వ బ్లాకు వరకు ఓవర్‌ఫ్లో సెక్షన్ నిడివి 1550 అడుగులుగా ఉంది.
- 44 అడుగుల సైజుతో 26 రేడియల్ క్రస్టుగేట్లు జలాశయం మట్టం 546 అడుగులుపైన అమర్చారు.
- కృష్ణానదికి భారీగా వరదనీరు వచ్చినప్పుడు ఈ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తారు.
- 11.70ల క్షల క్యూసెక్కుల వరద నీటిని స్పిల్‌వే మీదుగా విడుదలకు వీలుంటుంది.
- స్పిల్‌వే 546 అడుగుల స్థాయి నుంచి దిగువన 240 అడుగుల స్థాయిలో ఉన్న బకెట్ పోర్షన్‌లోకి పడిన నీరు స్కైజంప్ అవుతుంది.
- రేడియల్ క్రస్టుగేట్ల అమరిక ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు పర్యవేక్షలో జరిగింది.

డ్యాం నిర్మాణంలో పాల్గొన్న ఇంజనీర్లు..

- మొదట సర్వే చేసిన ఇంజనీర్ అలీనవాజ్ జంగ్
- మొదటి చీఫ్ ఇంజనీర్ జాఫర్‌అలీ
- నిర్మాణం పూర్తిచేసిన చీఫ్ ఇంజనీర్ ఎపీ రంగనాథ స్వామి
- నిర్మాణంలో సలహాదారుడు డాక్టర్ కేఎల్ రావు

ఆంధ్రజ్యోతి
4
కొత్తగూడెం
శుక్రవారం 4 ఆగస్టు 2017
కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు

మీజిల్స్‌రూబెల్లా పై ఏఎన్ఎంలకు అవగాహన

పాల్వంచ టౌన్‌: మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై ఏఎన్ఎంలు, స్టాఫ్‌నర్సులకు గురువారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సర్వలెన్స్ మెడికల్ అధికారి డాక్టర్ సుధీర్ సోని వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. వ్యాక్సిన్ అందజేత 17నుంచి ప్రారంభమవుతుందన్నారు. తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల వయస్సున్న అందరికి ఈ వ్యాక్సిన్ అందించాలని సూచించారు. ఒక్కసారి ఈ వ్యాక్సిన్ అందిస్తే.. జీవితకాలంలో పలు వ్యాధులు దరి చేరవని వివరించారు. దీన్ని అందచేసే విషయంలో అన్ని పీహెచ్‌సీల పరిధిలోని ఏఎన్ఎంలు తోడ్పడాలని కోరారు.

సేవాలాల్ జనసమితి మండల అధ్యక్షుడిగా రవీందర్ నాయక్

సుజాతనగర్‌: సుజాతనగర్ మండల సేవాలాల్ జనసమితి మండల అధ్యక్షుడిగా రవీందర్‌నాయక్‌ను నియమించినట్లు సేవా లాల్ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు బా జోత్ భాస్కర్ నాయక్ తెలిపారు. సుజాత నగర్‌లోగురువారం జరిగిన ముఖ్య కార్యక ర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులను రాజ్యా. ధికారానికి తీసుక రావడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తండాలను పంచాయతీలుగా మార్చాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు పూర్తిస్థాయిలో సంక్షే మ పథకాలు అందించాలని డిమాండ్ చేశా రు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉద్య మాలు తప్పవన్నారు. ఈ సందర్భంగా తనను మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన వారికి రవీందర్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

రామవరం పరిరక్షణలో త్యాగాలకూ వెనకాడం

● సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ● వర్కర్స్ యూనియన్ నేత దమ్మాలపాటి శేషయ్య

కొత్తగూడెంటౌన్‌: అభివృద్ధిలో వెనుకబాటుకు గురవు తున్న రామవరాన్ని పరిరక్షించుకునేందుకు ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోమని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ఉప ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి శేషయ్య స్పష్టం చేశారు. రామవరం ప్రజలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, మాజీ సింగరేణి కార్మికులకు ఆసరా పెన్షన్లు పునరుద్ధరించాలని, పారిశుధ్యం మెరుగుపర్చాలని, కొత్త ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రామవరం సెంటర్‌లో సీపీఐ చేపట్టిన జన ఘోష దీక్షలు గురువారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. గురువారం దీక్షలను ప్రారంభించిన నేతలు మాట్లాడారు. రామవరం వాసుల మొషను పాలకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.171 జీవోలో రామవరం పట్టాల సమస్యను పేర్కొనకుండా వివక్షతకు గురి చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకే రామవరం ప్రజలకు పట్టాలు సమస్యను అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఆరు వార్డుల పరిధిలో పారిశుధ్యం లోపించి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యాడన్నారు. పదవీ విరమణ అనంతరం సింగరేణి కార్మికులను క్వార్టర్ల నుంచి గెంటేసి రోడ్డు పాలు చేస్తోందని, ఈ విధానానికి యాజమాన్యం స్వస్తి చెప్పి నివాసమున్న క్వార్టర్లను ఆసరా పెన్షన్లు ఇవ్వాలని, ఇళ్లులేని పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. దీక్షల్లో యాకుబ్, జాని, రఫీ, మదనయ్య, జమీల్, వినయ్, ఇమ్రాన్, శివ, అక్బర్, సంతోష్, అఫ్జల్, రూపేష్, మొయిన్, పహీంతోపాటు మరో 40మంది 8వ రోజు దీక్షలో పాల్గొన్నారు. దీక్షల శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య, పట్టణ కార్యదర్శి భూక్యా రమేష్, నాయకులు అనిల్, అరుణ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడారు. ప్రజల పక్షాన సీపీఐ చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రామవరం ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు బరిగెల సాయిలు, గుత్తుల సత్యనారాయణ, వై. శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో మాట్లాడుతున్న దమ్మాలపాటి శేషయ్య

సినిమాలు

కొత్తగూడెం

● దుర్గా: ఫిదా
● పూర్ణ: గౌతమ్‌నంద
● పరమేశ్వరి: మాయామాల్
● విశ్వరూప: వాసుకి
● మహేశ్వరి: నిన్నుకోరి

పాల్వంచ

● వెంకటేశ్వర ఫిదా
● వేణుగోపాల్ నక్షత్రం
● శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శుక్రవారం డ్యూటీ డాక్టర్
రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 3న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 10న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	30
పచ్చిమిర్చి	50	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	15
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	30	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

● డీఎస్పీ 9440795310
● వన్‌టౌన్ సీఐ 9440795314
● టు టౌన్ సీఐ 9440904304
● త్రీ టౌన్ సీఐ 9440904305
● ఓఎస్‌డీ 9440795302

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతను నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం

కొత్తగూడెం టౌన్‌: ప్రజలపై వంట గ్యాస్ భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. తొలుత శేషగిరిభవన్ నుంచి ప్రధాన సెంటర్ల మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈసం రమాదేవి మాట్లాడుతూ నిత్యావసర ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలపై వంట గ్యాస్ ధర పెంపుదల నిర్ణయాన్ని ఖండించాలన్నారు. ఇది పేదలపై మరింత భారాన్ని మోపడమేనన్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ వ్యతిరేక విధానాలను తేటతెల్లం చేస్తోందన్నారు. ఇంధన ధరలతోపాటు వంట గ్యాస్ ధరలను పెంచేందుకు సంస్థలు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారన్నారని విమర్శించారు. వంట గ్యాస్ సిలిండర్‌పై నెలకు రూ.4లు పెంచే విధంగా, సబ్సిడీ ఎత్తివేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కార్పొరేట్ సంస్థలకు ప్రజల సొమ్మును దోచి పెట్టడమేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాళ్లు మేదిని లక్ష్మీ, సరిత, వెంకట లక్ష్మీ, ధనలక్ష్మీ, పుష్ప, సునిత, బాయమ్మ, లక్ష్మీ, స్వాతి, అనూష తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

● ఇద్దరిపై కేసు

జూలూరుపాడు: పాపకొల్లు, బేతాళ పాడు గ్రామాల్లో పోలీసులు జరిపిన దాడు ల్లో గుట్కా ప్యాకెట్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఏన్కూరు మండలం లింగన్నపేటకు చెందిన వ్యాపారి ముది గొండ హనుమంతరావు కిరాణా దుకా ణాలకు గుట్కాప్యాకెట్లను సరఫరా చేస్తు న్నా డు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఇళ్లా రాజేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వ హించి పాపకొల్లులోని ఒక కిరాణా దుకా ణానికి ఈ గుట్కాలు విక్రయిస్తున్న క్రమం లో అతని వద్ద నుంచి రూ.5000లు విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. బేతాళపాడు గ్రామంలో సముద్రాల శ్రీనివాసరావు అనే వ్యాపారి అంబర్, గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తుండడంతో అతని దు కాణంపై దాడులు నిర్వహించి రూ.2,320 విలువైన పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. హనుమంతరావు, శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుజాతనగర్‌లో..

సుజాతనగర్‌: గుట్కా ప్యాకెట్లు పోలీ సులు పట్టుకున్నారు. సుజాతనగర్ పోలీసు లకు అందిన సమాచారం మేరకు గురు వారం గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారనే సమాచారంతో పోలీసులు సుజాతనగర్‌లో తనిఖీలు నిర్వహించారు. సుజాతనగర్ ఆర్కే పాన్‌షాపు, పాత అంజనాపురం దుకాణా దారుడు వజ్రేశ్వరరావు వద్ద కొద్ది మొత్తంలో గుట్కా పట్టుకున్నారు. పోలీ సులు కేసు నమోదు చేశారు. గుట్కా ప్యా కెట్లు అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సింగభూపాలెం చెరువు నీటి విడుదల

సుజాతనగర్‌: సింగభూపాలెం చెరువు ఆయకట్టు రైతులకు గురువారం సాగునీటిని గురువారం విడుదల చేశారు. ఆయకట్టు రైతులు చెరువు వద్దకు చేరుకుని నారుమళ్లు ఎండిపోతున్నాయని, తక్షణమే నీరు విడుదల చేయాలని అధికారులను కోరారు. స్పందించిన డీఈ తిరుపతి, అధికారులు చెరువు వద్దకు చేరుకున్నారు. సుజాతనగర్ సర్పంచ్ సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం చెరువునీటి మట్టం కుడికాల్వ వద్ద 15 అడుగులకు చేరింది, 2,400 ఎకరాలను రైతులు సాగు చేయనున్నారు. నీటిని పొదుపుగా వినియోగించాలని, వృథాను తగ్గించి నీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, అప్పారావు, గోపిరెడ్డి నర్సింహారావు, నర్రా రామకృష్ణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ ఆత్మకమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి

పాల్వంచకు ఎల్ఈడీ వెలుగులు

పాల్వంచ టౌన్‌: పాల్వంచ పట్టణంలో ఇక ఎల్ఈడీ వెలుగులు విరజిమ్మనున్నాయి. ఈ మేరకు అవసరమైన సామాగ్రిని ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ దిగుమతి చేసుకున్నారు. పట్టణంలో గతంలో జరిగిన సర్వేలో మొత్తం 4,600 బల్బులను అమర్చాలని నిర్ణయించారు. ఇందుకోసం సుమారు 200 పాయింట్లను గుర్తించారు. పట్టణంలో పాత విధానంలో సెంట్రల్ లైటింగ్‌కు 250 వాట్స్ బల్బులు వాడుతుండగా ఈ నూతనవిధానంలో 110వాట్స్‌ను వాడనున్నారు. 40వాట్స్ ట్యూబ్‌లైట్స్‌కు బదులుగా ఎల్ఈడీ 18 వాట్స్‌ను బల్బులను వాడనున్నారు. దీంతో సగానికి సగం విద్యుత్ ఆదా అయ్యే అవకాశాలున్నాయి. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకే ఈ ఎల్ఈడీ బల్బుల వాడకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిపై మునిసిపల్ ఏఈ రాజేష్ స్పందిస్తూ.. ఎల్ఈడీ విద్యుత్ సామగ్రి కార్యాలయానికి చేరిందన్నారు. 1820 ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లు కార్యాలయానికి చేరాయన్నారు. పట్టణంలోని అన్ని కూడళ్ళ, రద్దీ ప్రాంతాల్లో త్వరలో వీటిని ఏర్పాటు చేసి పట్టణంలో ఎల్ఈడీ బల్బుల వెలుగులందిస్తామన్నారు.


ఎల్ఈడీ సామగ్రిని దిగుమతి చేస్తున్న దృశ్యం

సుజాతనగర్‌లో శ్మశానవాటికకు స్థల పరిశీలన

సుజాతనగర్: సుజాతనగర్‌లో స్మశానవాటిక కోసం గ్రామ శివారు ఎదుళ్లవాగు సమీపంలో సీతంపేట వెళ్లే రహదారి, శివాలయం సమీపంలో ఉన్న స్థలాలను అధికారులు గురువారం పరిశీలించారు. ఉపాధిలో భాగంగా స్మశానవాటికకు రూ. 10లక్షలు మంజూరు కావడంతో ఈ పరిశీలన జరిగింది. గ్రామానికి స్మశానవాటిక లేక చెరువుల్లో, కంప ఉన్న ప్రదేశాల్లో దహన సంస్కారాలకు లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. అనువైన రెండు ప్రదేశాలను పరిశీంచామని, ఒకదాన్ని ఎంచుకుని నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ, ఉపాధిహామీ ఇసీ రాజు పాల్గొన్నారు.

నిధులున్నా..అందని బిల్లులు

- ఏజెన్సీ నిర్వాహకులకు తప్పని వెతలు
- నాలుగు నెలలుగా అందని బిల్లులు
- మారుతున్న నిబంధనలతో తంటాలు
- నివేదికలందించడంలో హెచ్ఎంల నిర్లక్ష్యం



జూలూరుపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. నిధులున్నా వేతనాల చెల్లింపుల్లో జాప్యం ఇందుకు కారణమ వుతోంది. మండలంలో 55 ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 3,200ల మంది విద్యార్థులున్నారు. వీరికి భోజనాలందించే మధ్యా హ్న భోజన పథకం నిర్వాహకులకు మార్చి, ఏప్రిల్, జూన్, జూలై కు సంబంధించి బిల్లులు సహా గౌరవ వేతనాలూ మంజూరు కాలేదు. ప్రభుత్వం ముందస్తుగానే నిధులను విడుదల చేసినా సకాలంలో హెచ్ఎంలు నివేదికలు అందించకపోవడంతో కార్మికు లకు బిల్లులు అందే పరిస్థితి లేకుండా పోయింది. మండల వ్యాప్తంగా సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల వరకు బకాయిలు పేరుకుపోయాయి.

హెచ్ఎంలకు తలకు మించిన భారంగా మారిన నివేదిక

గతంలో మధ్యాహ్న భోజన బిల్లుల నివేదిక ఒక్కరోజులో తయారయ్యేది. మారిన నిబంధనల ప్రకారం కులాల వారీగా విద్యార్థుల వివరాలు, వారి హాజరు, భోజనం చేసిన వారి సంఖ్య, అందించిన గుడ్లు, వాటి ఖర్చుల వివరాలు కలిపి నాలుగు, ఐదు పేజీలు ఉండడంతో హెచ్ఎంలకు సమయం పడుతోంది. పైగా ఈ వ్యవహారం తమకు తలకుమించిన అదనపు భారమైందని హెడ్‌మాస్టర్లు వాపోతున్నారు. ఈ కారణంగానే బిల్లుల సమర్పణలో జాప్యం జరుగు తోందని హెచ్ఎంలు అంటున్నారు.

లక్ష వరకు రావాలి



నాలుగు నెలలుగా బిల్లులు.. దాదాపు లక్ష రూపాయలు రావాలి. క్రమం తప్పకుండా భోజనం అందిస్తున్నాం. బిల్లులు అందక పోవడం ఇబ్బందికరంగా ఉంది. అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్నాం. ఇకనైనా బిల్లులు, వేతనాలు మంజూరు చేయాలి.

- ముదిగొండ లక్ష్మీ, కార్మికురాలు, జూలూరుపాడు

నెల నెలా బిల్లులు చెల్లించాలి



మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు నెల నెలా బిల్లులు చెల్లించాలి. ఆలస్యం అవుతుండటంతో నిర్వహించడం కష్టంగా మారుతోంది. కిరాణా దుకాణాల్లో బాకీలు చెల్లించకపోవడంతో వ్యాపారులు ఒత్తిడి చేస్తున్నారు.

- కోటేశ్వరమ్మ, కార్మికురాలు, బేతాళపాడు

నివేదికల సమర్పణలో జాప్యమే కారణం



మధ్యాహ్న భోజన బిల్లుల నివేదికలు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం కారణంగానే కార్మికులకు బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యమవుతోంది. జూన్ నెలకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బిల్లులను ఎస్టీవో కార్యాలయానికి పంపించాం. త్వరలోనే వారి వారి ఖాతాల్లో డబ్బు జమవుతుంది.

- జి.వెంకట్, ఎంఈవో

రోడ్డు నిబంధనలు పాటించాలి: ఎస్ఐ

కొత్తగూడెం క్రైం: ఆటోడ్రైవర్లు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సూచించారు. బుధవారం పోస్టాఫీస్, బస్టాండ్, రైల్వేస్టేషన్, సూపర్‌బజార్, గణేష్‌టెంపుల్ , ఓల్డ్ బస్సు డిపో సెంటర్లలో నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న 40 మంది ఆటో డ్రైవర్లను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటో నడిపే డ్రైవర్ యూనిఫాం ధరించాలని, లైసెన్సు ఉండాలని పేర్కొన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలను తమ వద్దే ఉంచుకోవాలని సూచించారు.. టాప్ నెంబర్ లేని ఆటోలు, పరిమితికి మించి ప్యాసింజర్లను ముందు గానీ, ఆటోలో గానీ ఎక్కించవద్దని సూచించారు. మొదటి తప్పుగా భావించి డ్రైవర్లను పంపించారు.

ఆర్యవైశ్యుల పోస్టుకార్డుల విన్నపం

పాల్వంచటౌన్: నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆర్యవైశ్యులంతా పోస్టుకార్డులు పంపించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ చలువాది ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద వైశ్యుల సమస్యలను తెలిపేందుకు ఆరు నెలలుగా సభలు, సమావేశాల ద్వార ప్రయత్నించిన ప్రభుత్వం ఇంత వరకు గుర్తించలేదన్నారు. దీంతో సమస్యలను పోస్టుకార్డు ద్వార తెలిపే విధానాన్ని ఎన్నుకున్నామన్నారు. ఆర్యవైశ్యుల కార్పొరేషన్ రూ. 1000కోట్లతో స్థాపించాలని ముఖ్యమంత్రిని కోరనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీసభ్యుడు దారా నర్సింహారావు, పట్టణ అధ్యక్షుడు దారావత్ శ్రీనివాసరావు, ఉప్పల వెంకటేశ్వర్లు, దేవరశెట్టి ప్రసాద్, చవ్వా సంతోష్, కొప్పవరపు వీరబాబు పాల్గొన్నారు.

శిథిలభవనంలో అంగన్‌వాడీ కేంద్రం..ఎంపీపీ ఆగ్రహం



అంగన్‌వాడీకేంద్రంలో గుడ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ చిట్టిబాబు

జూలూరుపాడు: జూలూరుపాడు దళితవాడ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని శిథిలమైన భవనంలో నిర్వహిస్తుండడంపై ఎంపీపీ మూడు చిట్టిబాబు అంగన్‌వాడీ టీచర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితకాలనీ వాసులు ఫిర్యాదు మేరకు గురువారం కేంద్రాన్ని సందర్శించారు. భవనం నెర్రెలు ఇవ్వడంతో ఎప్పుడు తమ చిన్నారులకు ప్రమాదాలు సంభవిస్తాయోనని భయపడుతున్నామని చిన్నారుల తల్లిదండ్రులు తెలిపారు. తక్షణమే కేంద్రాన్ని ఖాళీ చేసి మరో చోట నిర్వహించాలని ఎంపీపీ సూచించారు.

సమస్యలను తీర్చండి... : ఎంపీడీవోకు కాలనీవాసుల వినతి

జూలూరుపాడు:తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని గురువారం కాలనీని సందర్శించిన ఎంపీడీవో, ఎంపీపీ ఎదుట దళితకాలనీ వాసులు వాపోయారు. విద్యుత్ స్తంభాలు లేవని, అంతర్గత రహదారులపై నడవడానికి అవస్థలు పడుతున్నామన్నారు. పైప్‌లైన్ లీకుతో తాగు నీరు కలుషితమవుతోందన్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శంకర్, సుబ్బారావు, పంపు ఆపరేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో పాస్ పుస్తకాలు తనిఖీ చేసిన తహసీల్దార్

జూలూరుపాడు: సత్తుపల్లి సంఘటన వెలుగు చూడడంతో తహసీల్దార్ జక్కని స్వర్ణ, రెవెన్యూ సిబ్బంది ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలను తనిఖీ చేశారు. రుణాలు తీసుకున్న రైతుల వివరాలను మేనేజర్ సురేష్‌బాబు నుంచి సేకరించారు. పట్టాదార్‌పాస్ పుస్తకాల్లోని రైతుల వివరాల 1బి, పహణీతో సరిపోతున్నాయో లేదో పరిశీలించారు. సుమారు 200ల మంది రైతులకు సంబంధించి పాస్ పుస్తకాలను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకులను సందర్శించి రైతుల పాస్ పుస్తకాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు.



వరలక్ష్మీ పూజలో పాల్గొన్న చిన్నారులు

భక్తిశ్రద్ధలతో విద్యార్థుల వరలక్ష్మీ పూజలు

లక్ష్మీదేవిపల్లి: వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని గురువారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లక్ష్మీదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. విద్యార్థులచే ఉపాధ్యాయులు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరింపచేసి వ్రత విశిష్టతను వివరించారు. శ్రావణమాసంలో అమ్మవారిని పూజించడం వల్ల అష్టఐశ్వర్యాలు, విద్యాబుద్ధులు సిద్దిస్తాయని పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

టీఎన్ఎస్ఎఫ్ నిరసన

పాల్వంచ: టీడీపీ నాయకుడు రేవంతిరెడ్డిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ తెలుగునాడు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. డిగ్రీ కళాశాల నుంచి ర్యాలీగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు వెళ్లి అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు అభినవ్, పట్టణ కార్యదర్శి బాణోతు ప్రసాద్, తులసీరాం, ఇబ్రహీం, ప్రసాద్, రాజేష్, సురేష్ పాల్గొన్నారు.

జూలూరుపాడు:హైదారాబాద్ ఆర్టీకల్చర్ యూనివర్సిటీలో విద్యార్థుల అక్రమ అరెస్టును ఖండిస్తూ సంఘీభావం తెలపడానికి యూనివర్సీటీకి వెళ్లిన టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి సుమంత్ విమర్శించారు. గురువారం గుండెపుడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

కొత్తగూడెం టౌన్ : రేంత్‌రెడ్డిని అరెస్ట్ చేయడం దారుణమని గురువారం కొత్తగూడెంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్ట్‌లు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు స్టీవెన్, రాందాస్, చంటి, రవి, రాజు, వీరన్న, శేఖర్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి: ఎంఈవో

ఇల్లెందు: ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న త్రీఆర్స్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అంకితభావంతో విజయవంతం చేయాలని ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు కోరారు. గురువారం జేకే కాలనీ సింగరేణి పాఠశాలలో ప్రాథమిక తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫారాలను ఆయన అందజేశారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఫిదా
లలిత్ కళామందిర్ - గౌతమ్‌నంద
శ్రీ సీతారామ - వాసుకి

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

ఇల్లెందురూరల్: వ్యవసాయశాఖ విజిలెన్స్ అధికారులు ఫెర్టిలైజర్స్ దుకాణాలల్లో గురువారం తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ స్కాడ్ భద్రాచలం ఏడీఏ డీ. రాములు, ఇల్లెందు ఏడీఏ వాసవిరాణి, ఏవో నర్సింహరావు ఇల్లెందు పట్టణం, రొంపేడ్, కొమరారం, పోలారం గ్రామాల్లోని వివిధ ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ డీ. రాములు మాట్లాడుతూ నకిలీ ఎరువుల, విత్తనాలు అమ్మినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ యజమానులు ఎప్పటికప్పుడు స్టాక్ రికార్డులను ఏర్పాటు చేయాలని, రైతులకు ఇస్తున్న ప్రతి కొనుగోలుపై రిసిప్ట్‌లను అందజేయాలన్నారు.

'తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉండాలి'



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్: ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని ఎంపీడీవో కనకదుర్గ, సుదిమళ్ల సర్పంచ్ చీమల నాగరత్నమ్మ కోరారు. గురువారం మండల పరిధిలోని సంజయ్‌నగర్ ప్రాంతంలో స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా 20 మరుగుదొడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్లులేని కుటుంబాలకు రూ. 12వేల ఆర్థిక సహాయం అందించి మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గారావు, ఏపీవో శ్రీరాణి, ఎంపీటీసీ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి షర్మిల, మండల కో ఆప్షన్ సభ్యుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో మొక్కలు పెంచాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్య



మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి: మొక్కలు పెంచటాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా మండలంలోని కోయగూడెం గ్రామంలో గ్రామస్థులతో కలిసి గురువారం మొక్కలు నాటారు. అనంతరం 4వేల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, కోయగూడెం సర్పంచ్ పూనెం సురేందర్, ఎంపీటీసీ సభ్యుడు పెరుగు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గంగారపు కోటేశ్వరరావు, బోడు సర్పంచ్ కుంజా వీరభద్రం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రామకిష్టాపురం పాఠశాల సందర్శన

గొల్లపల్లి పంచాయతీ రామకిష్టాపురం ప్రాథమిక పాఠశాలను గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. పాఠశాలలో తక్కువ మంది విద్యార్థులు ఉండటాన్ని ఎమ్మెల్యే గుర్తించి ఉపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రైవేటు ధీటుగా బోధన జరుగుతుందని గ్రామంలోని పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలని గ్రామస్థులను ఆయన కోరారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యుడు సురేందర్‌రావు ఉన్నారు.

మట్టిరోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

టేకులపల్లి: మండలంలోని గొల్లపల్లి పంచాయతీ కారుకొండ క్రాస్ రోడ్డు నుంచి రామకిష్టాపురం వరకు మట్టి రోడ్డు నిర్మాణం పనులను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. కారుకొండ క్రాస్‌రోడ్డు-రామకిష్టాపురం వెళ్లే మార్గంపై రహదారికి మోక్షమెన్నడో? అధ్వానంగా రోడ్డు, పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో గత నెల20న వార్తా కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తన నిధుల నుంచి గ్రావెల్ రోడ్డు వేయటం కోసం రూ.2లక్షలు మంజూరు చేశారు. ఈ రహదారికలో ప్రజలు నిత్యం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బీటీ రహదారి మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. వర్షాలకు ఈ రహదారి బురదమయంగా ఉండటంతో గ్రావెల్ వేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు లక్కినేని సురేందర్‌రావు, గొల్లపల్లి, కోయగూడెం, బోడు సర్పంచులు బానోతు సాములు నాయక్, పూనెం సురేందర్, కుంజా వీరభద్రం, ఏఈ సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మరిచి కమ్యూనిస్టులపై వ్యాఖ్యలు

ఇల్లెందు: కమ్యూనిస్టులపై సీఎం కేసీఆర్ స్థాయిని మరిచి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు తనానికి, మూర్ఖత్వానికి నిదర్శనమని సీపీఎం పట్టణ కార్యదర్శి అబ్దుల్‌నబీ విమర్శించారు. కేసీఆర్ కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టి బొమ్మను గురువారం జగదాంబ సెంటర్‌లో సీపీఎం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నబీ మాట్లాడుతూ సీఎం తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజల ఆగ్రహానికి గురికాకతప్పదని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో తాళ్లూరి కృష్ణ, ఎం. మోహన్‌రావు, బీ. మోహన్‌రావు, నేయిం, ఖాదర్, పద్మ, సాయి, సురేష్ పాల్గొన్నారు.

● సీపీఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ప్రశ్నిస్తున్నందుకే..



ఆందోళన చేస్తున్న నాయకులు

టేకులపల్లి: వామ పక్షాల పట్ల కేసీఆర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. టేకులపల్లిలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను, దొర అహంకారాన్ని ప్రశ్నిస్తున్నారని కమ్యూనిస్టులపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. సమావేశంలో కర్నుల వీరన్న, వీసం నర్శింహారావు,పూనెం స్వామి, కుంజా రమేష్, పాపయ్య, జోగయ్య, రామ్మూర్తి, రాములు పాలొగన్నారు.

అరెస్ట్‌ను నిరసిస్తూ టీఎన్ఎస్ఎఫ్ నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

ఇల్లెందుటౌన్: హైదరాబాద్‌లోని హార్టీకల్చర్ యూనివర్సిటీలో శాంతియుతంగా నిరసన జరుపుతున్న విద్యార్థులు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఇల్లెందులో వినూత్న నిరసన చేపట్టారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సుమారు గంటపాటు ఎండలో విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చొని ప్రభుత్వ విధానాన్ని ఖండించారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నట్‌రాజ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాందావత్ రమేష్‌బాబు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మట్టెల రత్నాకర్, గొగ్గెల రాజేష్, రెంటాల మహేష్, శ్రావణ్, ప్రవీణ్, సందీప్, విశాల్, కరుణాకర్, శ్రీకాంత్, కరీం, పవన్, సాగర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెల మృతి



మృతి చెందిన గేదెలు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోగల ఓసీ నిర్వాసిత కాలనీలో గురువారం విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతిచెందగా మరో గేదెకు తీవ్రగాయాలయ్యాయి. కాలనీకి చెందిన ఎర్రంకుమార్ అనే వ్యక్తికి చెందిన మూడు గేదేలు గురువారం మధ్యాహ్నం సమయంలో నీరు తాగేందుకు ఓ మడుగు వద్దకు వెళ్లగా విద్యుదాఘాతంతో గుంతలోనే పడి చనిపోయాయి. మడుగులోనే దూరంగా ఉన్న మరో గేదెకు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. జేకే-5 ఓసీ నుంచి ఓసీ కార్యాలయానికి వెళ్లే విద్యుత్ మేయిన్ లైన్ స్తంభం ప్రక్కనే ఉన్న మడుగులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు గేదేలను పరిశీలించారు. కాగా తమ గేదేల మృతికి సింగరేణి అధికారుల నిర్లక్షమే కారణమని ఎర్రంకుమార్ కుటుంబ సభ్యులు ఆరోపించారు. విద్యుత్ నీటి గుంతలోకి ప్రవహించడంతోనే మృతిచెందాయని పేర్కొన్నారు. ప్రమాదవార్త సమాచారం వెంటనే ఇచ్చినప్పటికీ ఆలస్యంగా చేరుకున్నారని వాపోయారు. తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

హక్కుల రక్షణకు పోరాడాలి

ఎన్డీ జిల్లా నాయకుడు ఊక్లా

టేకులపల్లి: ఆదివాసీ హక్కుల రక్షణ కోసం గిరిజనులందరూ సంఘటితంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు బానోతు ఊక్లా పిలుపునిచ్చారు. టేకులపల్లిలో గురువారం జరిగిన సమావేశంలో ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నాయకులు హక్కులను తుంగలో తొక్కుతున్నారన్నారు. పెసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాలను బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈనెల 5న ఇల్లెందులో జరుగు సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎన్డీ మండల నాయకులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, జోగ పోతయ్య, పూనెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులపై యువజన కాంగ్రెస్ ఆందోళన

ఇల్లెందురూరల్: ఇల్లెందు గౌతమబుద్ధ ఐటీఐలో కళాశాల యాజమాన్యం పరీక్షల ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను వివిధ రకాల ఫీజుల పేరుతో వసూళ్లకు పాల్పడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ. యాకూబ్‌పాషా ఆరోపించారు. ప్రభుత్వం కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రామారావు, నవీన్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శన

ఇల్లెందుటౌన్: ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇల్లెందులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. జూనియర్ కళాశాల నుంచి పట్టణ పురవీధులగుండా ప్రదర్శన చేస్తూ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాళంగి హరికృష్ణ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బాలికలకు మరుగుదొడ్ల సౌకర్యం, తాగునీటి, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాగర్, కార్యదర్శి బయ్య అభిమన్యూలతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.